
# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



2వ పేజీలో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
మంగళవారం 15-4-2025
పేజీలు: 8

# పర్యాటకానికి గ్రహణం



- గత ప్రభుత్వ ప్రాజెక్టులపై కూటమి అనాసక్తి
- అయోమయంలో నేచ్యురల్ హిస్టరీ పార్క్ కైలాసగిరిపై కాటేజీలు, అర్బన్ అమ్యూజ్‌మెంట్ ప్రాజెక్టులు
- డీపీఆర్‌లు సిద్ధమైనా ముందుకు సాగని ప్రతిపాదనలు
- సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు రూ.కోట్లు వృథా
- ఆ ప్రతిపాదనలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

...వచ్చాడు మొదలెట్టండి అన్నట్టుంది విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) పరిస్థితి. ప్రభుత్వం మారినప్పుడల్లా పాత ప్రాజెక్టు ప్రతిపాదనలు బట్టదాఖలవడం.. కొత్త ప్రాజెక్టులు తెరపైకి రావడం సర్వ సాధారణమైపోయింది. అయితే ఈ ప్రాజెక్టుల సమగ్ర నివేదిక రూపకల్పనకు చేస్తున్న రూ.కోట్ల ప్రజాధనం వృథా అయిపోతోంది. ప్రభుత్వాలు చేస్తున్న రాజకీయాలతో విశాఖ అభివృద్ధి కుంటుపడుతోందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు విశాఖ పర్యాటకానికి గొడ్డలుపెట్టుగా మారుతున్నాయి. ఇందుకు గత వైసీపీ ప్రభుత్వంలో సిద్ధమైన డీపీఆర్‌లపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులకు అడుగులు వేస్తుండడమే నిదర్శనం. గత ప్రభుత్వంలో నేచ్యురల్ హిస్టరీ పార్క్, కైలాసగిరిపై కాటేజీలు, అర్బన్ అమ్యూజ్‌మెంట్ పార్కుల ప్రాజెక్టులపై ప్రస్తుత ప్రభుత్వం విముఖత చూపిస్తోంది. వీటిని పక్కన పెట్టి కొత్తగా ఈస్ట్ కోస్ట్ హ్యాబిటేట్ సెంటర్, వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాలిటీ ఎరీనా, 3 స్టార్ హోటల్ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది.

### పర్యాటక ప్రాజెక్టులకు అడుగులు పడేనా..

విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వీఎంఆర్‌డీఏ పలు కీలక ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. ఈ ప్రాజెక్టుల అడుగులు ఇపుడు ముందుకు పడతాయో? లేదో? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

గ్లాస్ బ్రిడ్జ్‌పై నడుస్తూ సముద్ర అందాలను ఆశ్వాదించేలా.. రూ.7.8 కోట్లతో వీఎంఆర్‌డీఏ పార్క్‌కు ఆగ్నేయంగా సముద్రం ఒడ్డు నుంచి సముద్రం లోపలకు 91 మీటర్ల పొడవుతో ఓషన్ డెక్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఏపీయూఐఏఎంఎల్) డిజైన్ సిద్ధం చేసింది. కైలాసగిరిపై రూ.4.69 కోట్లతో.. సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియం నిర్మాణానికి వీఎంఆర్‌డీఏ అధికారులు పంపించిన ప్రతిపాదనలకు గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.40 కోట్ల అంచనా వ్యయంతో పీపీపీ పద్ధతిలో అమ్యూజ్‌మెంట్, గేమింగ్, ఫన్, స్కేటింగ్, అక్వేరియం.. ఇలా అన్నీ రకాల (తరువాయి 2వ పేజీలో)

# క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా

## హోంమంత్రి అనిత



**అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిదని, ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడ ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడం జరిగిందని హెూం మంత్రి అనిత తెలిపారు. సాధారణంగా అగ్ని ప్రమాద%శీ% జరిగిన ఘటనలో చనిపోయిన వ్యక్తుల మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం ఇస్తారని, కైలాసపట్నం ఘటనలో మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగిందని, వీలైనంత త్వరగా మృతుల కుటుంబ సభ్యులకు పరిహారం అందజేస్తాం అన్నారు. మృతుల దహన సంస్కార ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కూడ క్షతగాత్రులకు 50 వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిదన్నారు. క్షతగాత్రుల వైద్యపరమైన ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రం ప్రమాదంపై విచారణ కొనసాగుతుందని, ప్రాథమిక విచారణలో ఉండాల్సిన మెటీరియల్ కన్నా ఎక్కువ మేటీరియల్ ఉన్నదని అధికారులు నిర్ధారించారన్నారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

జిల్లాలో 40 వరకు బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని వాటిలో 21 తయారీ కేంద్రాలకు మాత్రమే లైసెన్స్ ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాణా సంచా తయారి కేంద్రాలపై అధ్యయణం చేస్తున్నామని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటుమన్నారు. రాష్ట్రంలో ఎన్ని బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయి, వాటిలో భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అన్న దాని పై కమిటి వేసి విచారణ చేయిస్తామన్నారు. ఎల్జి పాలిమర్స్ ప్రమాదంలో మృతులకు కోటి రూపాయలు ప్రకటించిన వైసిపి ప్రభుత్వం (తరువాయి 2వ పేజీలో)

## మధురవాడలో మరో దారుణం

# నిండు గర్భిణీ భార్యను చంపిన భర్త



**మధురవాడ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** మధురవాడ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన భార్యను హత్య చేశాడు. వివరాల్లోకెళ్తే అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీధర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డాడ జ్ఞానేశ్వర్ 2022 డిసెంబర్ 10న పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో వీరు నివాసం వుంటున్నారు. ఇప్పటివరకు (తరువాయి 2వ పేజీలో)

# జనసేన పార్టీలోకి ముగ్గురు కార్పొరేటర్లు



**విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** వీఎంసీలో అవిశ్వాసం నెగ్గేందుకు జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యూహాలు ఫలిస్తున్నాయి. జీవీఎంసీ మేయర్ కూటమి ఖాతాలోకి తీసుకురావడానికి వంశీకృష్ణ శ్రీనివాస్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. జనసేన పార్టీ ఇప్పటికే 11 మంది కార్పొరేటర్లు (తరువాయి 2వ పేజీలో)

సూర్య
www.suryaa.com
మంగళవారం 15 ఏప్రిల్ 2025

## నగర అభివృద్ధికి సహకరించండి: కమీషనర్ జయరాం




**పాలకొండ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** నగరపంచాయితీ పరిధిలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు పట్టణంలోని షాపు యజమానులు వర్తకులు సహకరించాలని అందులకు గాను ప్రతి షాపు వద్ద విధిగా 65 లీటర్ల కెపాసిటీ డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకుని మీవద్దకు వచ్చే చెత్త సేకరణ సిబ్బందికి మాత్రమే అందించవలెనని. రాత్రి షాపు మూసినపుడు రోడ్లపై చెత్తను వేయకుండా డస్ట్ బిన్ మీ షాప్ ముందు ఏర్పాటు చేసుకొని చెత్తను అందులో వేయవలెను. చెత్త సేకరణ సిబ్బంది వాటిని సేకరించగలరు. అట్లు కాక రోడ్లపై వేసినచో అపరాధరుసుము విధించబడును. ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా నిషేదించబడినవి. తనిఖీలలో ప్లాస్టిక్ కవర్లు లేదా గ్లాసులు,టీ కప్పులు మొదలగునవి షాపులో ఉన్నయడల/ లేదా వినియోగించినయడల అపరాధరుసుము విధించడమే కాకుండా షాపు సీజు చేయబడును. అందుకు తప్పిన యడల ఎంపిఎం యాక్ట్ 1965 ప్రకారము మీపై చట్టప్రకారము చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

## సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన గురుకుల విద్యార్థులు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గురుకుల పాఠశాల మరియు కళా శాల విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరచడంతో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ విద్యార్థులను అభినం దించారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ప్రత్యేక బహుమతు లను అందజేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఎండాడ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** ఎండాడ మండల అధ్యక్షులు సి హెచ్ నాగరాజు శ్రీ భీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఋషికొండ ఎస్సీ కాలనీ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ యొక్క ముఖ్య కార్యక్రమానికి విచ్చేసిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ మాధవరావు అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి ఎంతో గొప్పగా పార్టీ కార్యకర్తలకి ప్రజలకి వివరించారు అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా పాల్గొన్న పార్టీ కార్యకర్తలు వైస్ ప్రెసిడెంట్ వివి సుబ్బరాజు శేషు లతాంబ సెక్రెటరీ సరస్వతి కే మహాలక్ష్మి సత్యనారాయణ బూత్ ప్రెసిడెంట్ రాజేశ్వరి సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్. సోషల్ మీడియా కో కన్వీనర్ బి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక ఎల్ ఐ సి జంక్షన్, అంబేద్కర్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాధన్, దక్షణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ యాదవ్,, ఎమ్.ఎల్.సి వేపాడ చిరంజీవిరావు లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారన్నారు. అంటరాని కుటుంబంలో పుట్టి, మహా వ్యక్తులలో మహోన్నతుడుగా ఆయన ఎదగడానికి కారణం విద్య ఒక్కటే కాదని దానికి తోడుగా కార్యసిద్ధి కూడా ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవలంబిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అటువంటి వ్యక్తిని ఈ పుడమి ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు. దక్షణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బడుగు బలహీన వర్గాలకి రిజర్వేషన్లు కల్పించి వారు ఉన్నతకి ఎనలేని కృషి చేశారని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కే విశ్వనాథన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, వివిధ కుల సంఘాల నాయకులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**పాలకొండ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్** : వ ం ం డ ల ం లో వెలగవాడ గ్రామంలో సోమ వారం నవభారత రాజ్యాంగ నిర్మాత శ్రీశ్రీ భీమ్రావు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ చేతుల మీదుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహావిష్కరణ గావించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ఆ మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వాన్ని ప్రస్తుతిస్తూ వర్తమాన భవిష్యత్తు కాలాలలో మన దేశానికి దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని నిర్మించి, ఈరోజు ప్రపంచ దార్శినికుడిగా, యోధునిగ కొనియాడ బడుతున్న వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు , విగ్రహ ప్రదాత సత్యం , పాలకొండ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ , చిన్నమంగళపురం ఎంపిటిసి ప్రతినిధి నవీన్ కుమార్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు గర్భాన సత్తిబాబు , గండి రామి నాయుడు గారు, పాలకొండ ప్రాంత దళిత నాయకులు భరత్ భూషణ్ , బత్తిని మోహన్ , రవి , వెలగవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ , గ్రామ పెద్దలు సీమల కృష్ణారావు మరియు కూటమి నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన ఐకాన్ యూత్ అసోసియేషన్ కు చెందిన శంకర్రావు,లక్ష్మణరావు వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమం చివర్లో గ్రామంలో వృద్ధులకు చీరలు దుప్పట్లు పాలకొండ ఎంపీపీ శ్రీమతి బొమ్మాలి భాను మరియు దళిత నాయకులు శ్రీ బొమ్మలి సుధాకర్ రావు చేతుల మీదుగా ఐకాన్ యూత్ అసోసియేషన్ వారు అందించడం జరిగింది.

(మొదటి పేజీ తరువాయి)

## పర్యాటకానికి గ్రహణం

ఆహ్లాద, వినోద కేంద్రాలు ఒకే చోట విశాఖ ప్రజలను అలరించేలా పోలీస్ బ్యారెక్స్ సమీపంలో వైశాఖి జల ఉద్యానవనం స్థలంలో 'ఎంటర్‌టైన్‌మెంట్, ఫన్ జోన్'కు ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణకు వీఎంఆర్‌డీఏ బిడ్లు సైతం ఆహ్వానించింది. రూ.18 కోట్లతో కైలాసగిరిపై కాటేజీలు, రివాల్వింగ్ రెస్టారెంట్ ప్రాజెక్టు పనులను తిరిగి చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేసింది. కాపులుప్పాడ ప్రాంతంలో నేచ్యురల్ హిస్టరీ పార్కు అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేశారు. ఇలా మరికొన్ని పర్యాటక ప్రాజెక్టులకు వీఎంఆర్‌డీఏ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

### విశాఖ అభివృద్ధికి ఆటంకంగా..

ప్రభుత్వాలు మారినప్పుడల్లా తీసుకుంటున్న నిర్ణయాలు విశాఖ పర్యాటకాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో రూ.కోట్లతో సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనలు వృథాగా మారుతున్నాయి. ఇప్పటికే వైశాఖి జల ఉద్యానవనం స్థలంలో ప్రతిపాధించిన అర్బన్ అమ్యూజ్‌మెంట్ పార్కుకు మంగళం పాడేశారు. ఆ ప్రాంతంలో రూ.40 కోట్లతో ప్రాజెక్టు తీర్చిదిద్దినప్పటికీ.. లీజు ధరలు, నిర్వహణ వ్యయం భారంగా మారుతుందన్న నెపంతో ఈ ప్రాజెక్టును రద్దు చేశారు. పీపీపీ పద్ధతిలో నిర్వహించే ఈ అమ్యూజ్‌మెంట్ ప్రాజెక్టును రద్దు చేయడంతో ఓల్డ్ టౌన్‌లో ఎంటర్‌టైన్మెంట్ దూరమైంది. అలాగే కైలాసగిరిపై కాటేజీలు, కాపులుప్పాడలో నేచ్యురల్ హిస్టరీ పార్కు ప్రాజెక్టులు కూడా నష్టదాయకమని ఇపుడు తేల్చారు. దీంతో ఈ రెండింటినీ చేపట్టే అవకాశాలు లేవు. అలాగే బీచ్ రోడ్డులోని వీఎంఆర్‌డీఏ పార్కు వెనుక బీచ్‌లో ఓషెన్ డెక్‌కు ప్రతిపాదనలు సిద్ధమైనప్పటికీ.. సీఆర్‌జెడ్ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. వాటి కోసం ఇప్పటి వరకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్న దాఖలాలు లేవు. ఇలా గతంలో ప్రతిపాదనలు చేసిన ప్రతీ ప్రాజెక్టుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి.

## క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా

ఇప్పటి వరకు వారికి పరిహారం అందజేయలేదని, ఎల్జీ పాలిమర్స్ ఘటనలో బాధితులను అప్పటి ముఖ్యమంత్రి ఎలా పరామర్శించారో అందరికి తెలుసన్నారు. నిన్న ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అప్రమత్తమైందని ప్రజా ప్రతినిధులు,అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాడం జరిగిందని హోం మంత్రి అనిత తెలిపారు.

## భార్యను చంపిన భర్త

వీరి ఇంట్లో వీరికి వివాహం అయినట్టు మృతురాలు గర్భవతి అయినట్టు కూడా తెలియదని సమాచారం. అయితే సోమవారం వీరికి డెలివరీ డేట్ కూడా ఇచ్చినట్టు తెలియ వచింది రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాల్సి ఉంది. ఆదివారం ఎందుకు సోమవారం వెల్దామని భర్త నచ్చ చెప్పాడు. అయితే అంత కూడా జ్ఞానేశ్వర్ కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉన్నట్లు మృతురాలకు తెలియడంతో తరచూ గొడవలు జరుగుతుండేవి ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహారా శైలిపై ఆమెకు మరింత అను మానాలు ఎక్కువయ్యాయి. వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలో చున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వ కుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలిం చారు. ఇప్పటికే ఆమెకు మృతిచెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీక రించినట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ తల్లితోపాటు ఈ భూ ప్రపంచం లోనికి అడుగుపెట్టకుండానే ఒక పసికందు తల్లి గర్భంలోనే అంతరిం చిపోవడం దారుణం ఇటువంటి కిరాతకులకు కఠినంగా శిక్షించాలని బాధితురాలు బంధువులు డిమాండ్ చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు మరిన్ని వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.

## జనసేన పార్టీలోకి ముగ్గురు కార్పొరేటర్లు

ఉండగా మరో ముగ్గురు కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేర్చేందుకు సమ్మహాలు చేస్తున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కర్ రావు కూడా పార్టీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు, ఆయన సతీమణి 91 వ వార్డు బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి , ఆయన కోడలు 92వ వార్డు కార్పొరేటర్ జ్యోత్స్న లతో సంప్రదింపులు జరిపి జనసేన పార్టీలో చేరేందుకు మార్గం సుగమనం చేశారు. అదేవిధంగా కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి జనసేన పార్టీ లో చేరనున్నారు.విశాఖ నగర జనసేన అధ్యక్షులు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,రూరల్ జనసేన అధ్యక్షులు , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సారధ్యం లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ సమక్షం లో జనసేన పార్టీలో త్వరలో చేరనున్నారు. దీంతో జీవీఎంసీ అవిశ్వాస తీర్మానంలో కూటమి పార్టీ నెగ్గేందుకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పటికే కూటమి కార్పొరేటర్ లో జీవీఎంసీ అవిశ్వాసంలో నెగ్గడానికి రెండు మూడు ఓట్లు తక్కువ ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. అవిశ్వాసం నెగ్గడం కష్టమే నన్న తరుణంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కార్పొరేషన్ ను కూటమి ఖాతాలో వేసే బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇందులో భాగంగా బెహరా భాస్కరరావు ఆయన సతీమణి కోడలు ఇద్దరినీ జనసేన పార్టీలో చేర్పడానికి సిద్ధం చేశారు. దీంతో జీవీఎంసీ మేయర్ పీఠం కూటమి పార్టీ ఖాతాలో చేరబోతుంది.






## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పాయకరావుపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్.

పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి,బొంది కాశీ విశ్వనాథ్,చింతకాయల రాంబాబు,సురా సుబ్రహ్మణ్యం,కసింకోట సత్తిబాబు,గుల్లా నాగరాజు, బోడపాటి శ్రీను,ముంజులూరి దుర్గాప్రసాద్, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల విగ్రహాలను ప్రతిష్టించిన స్పీకర్ అయ్యన్న దంపతులు.



నర్సీపట్నం, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :

నర్సీపట్నం మున్సిపాలిటి పరిధిలోని అప్పన్నదొరపాలెంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , సతీమణి చింతకాయల పద్మావతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులను సాదరంగా ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ సీతారాముల వారికి ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా కొనసాగింది. వేద పండితులు వేదమంత్రాలతో మహోత్సవాన్ని నిర్వర్తించారు. ప్రతిష్ఠ అనంతరం సీతారాముల వారికి విశేష పూజలు నిర్వహించగా, గౌరవ స్పీకర్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు గౌరవ స్పీకర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహిళలు ప్రత్యేక ఉత్సాహంతో పాల్గొని, ఆధ్యాత్మికతకు ప్రతిరూపంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

# జాలంపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



వి మాడుగుల మేజర్ న్యూస్ వి మాడుగుల జాలంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ బాణం భీమన్న దొర ఎక్స్ సర్పంచ్ పల్లా శ్రీనివాసరావు ఎక్స్ ఎంపీటీసీ అండ్ ఎక్స్ సర్పంచ్ బోయ పార్వతమ్మ జాలంపల్లి ఉపసర్పంచ్ బోరా లక్ష్మీ చిన్న పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ గుమ్మడి అప్పారావు నమ్మి బాలరాజు గొర్లి శ్రీనివాసరావు కోన చంటి అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కలు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు యూత్ మహిళలు పెద్దలు చిన్న పిల్లలు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు ఎక్స్ సర్పంచ్ మండల యాదవ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ మహాశక్తి జ్ఞాన వంతుడు విద్యావంతుడుఅంబేద్కర్ ఒక్క దళితవర్గానికే నాయకుడు కాదని బడుగు బలహీన వర్గాల అందరి ఆశాజ్యోతి అని ఆయన అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుకూలంగా నడుచుకోవాలని ఆయన అన్నారు అంబేద్కర్ ఆరోజు రాజ్యాంగం లో రాసిన ఆదేశ సూత్రాలు మేరకు ఈరోజు మన ఈ విధంగా ఉన్నామని ఈరోజు ఒక సర్పంచ్ కైనా ఎంపీటీసీ కైనా ఉద్యోగాలకైనా వివిధ పదవులు కైన ఎన్నిక అవుతున్నా మంటే ఆరోజు ఆయన రాజ్యాంగంలో రాసిన రిజర్వేష న్లే హక్కులు ఈనాటికి కారణం అని ఆయన అన్నారు అదేవిధంగా మన యూత్ కుర్రోళ్ళు మంచి మంచి చదువులు చదువుకొని ఎదగాలని ఆయన అన్నారు

## నాతవరంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నర్సీపట్నం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: లినాతవరం మండలంలో ప్రతి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పలు గ్రామాలలో దళితవాడలలో యువకులు అన్నదాన కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇంత స్వేచ్ఛగా, స్వాతంత్రంగా జీవిస్తున్నారంటే దానికి కారణంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాకెరెడ్డి పుల్లయ్యనాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, నల్లబెల్లి దేముడునాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారావు, ఆశ, ఉపాధి హామీ సిబ్బంది, వీఆర్పీలు పాల్గన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ ఘనంగా జయంతి వేడుకలు



గొలుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్గొలుగొండ మండలం లో ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ప్రథమ పౌరురాలు మరియు అనకాపల్లి జిల్లా వైయస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లోచల సుజాత, గొలుగొండ మండల అధ్యక్షురాలు శ్రీమతి గజ్జలపు మణికుమారి మరియు కూటమి నాయకులు హాజరై ముందుగా ప్రధాన కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ భారీ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ తో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గారు వై తారకేశ్వరరావు గారు, అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జరిగింది తదనంతరం అన్న సంతార్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



డుంబ్రిగుడ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:-

మండలంలో రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. మండల కేంద్రం డంబ్రిగుడలో కిడారి సామాజిక భవనంలో ఆయన చిత్రపటానికి తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, స్థానిక సర్పంచ్ వెంకటరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సచివాలయ ఉద్యోగులు, అల్లూరి యూత్ సభ్యులు ఘన నివాళులను అర్పించారు. అరకు పంచాయతీ కేంద్రంలో ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ, సర్పంచ్ శారద నివాళు లను అర్పించారు. గుంట గన్నెల, డోమంగి, గుంటసీమ పంచాయతీ కేంద్రాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గొలుగొండ మండలంలో ఈదురు గాలుల బీభత్సం

### మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు



గొలుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్గొలుగొండ మండలంలో గత రాత్రి వీసిన ఈదురు గాలుల వలన మామిడి తోటలకు తీవ్ర నష్టం జరిగింది. వేపుగా కాచిన సుమారు 2 టన్నుల మామిడి కాయలు రాలిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ ఘటనలో పాత మల్లంపేట పంచాయతీ నిమ్మగెడ్డ గ్రామానికి చెందిన గోరా పంతులు బాబు అనే రైతు తన మామిడి తోటలో ఆశించిన పంట కోల్పోయాడు. ఈదురు గాలుల కారణంగా తాము చేతికి అందిన మామిడి కాయలు నేలకు రాలిపోవడంతో అతను తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.రైతుల పరిస్థితి గురించి గోరా పంతులు బాబు మాట్లాడుతూఈ ఈదురు గాలుల వలన మామిడికాయలు మొత్తం నేలమట్టం అవ్వడంతో తీవ్రంగా నష్టపోయానని,కనీసం మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఈ నష్టాల నుండి మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నాం" అని ఆవేదన చెందారు. ప్రకృతి బీభత్సం ఎదుర్కొన్న రైతులకు తగు నష్ట పరిహారం అందించాలని, వారి ఆర్థిక భద్రత కోసం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలో రైతులు ఎదుర్కొన్న నష్టాలను పరిశీలించి, వారికి తక్షణ సహాయం అందించేందుకు అధికారులు ముందుకు రావాలని స్థానికులు ఆశిస్తున్నారు. ప్రకృతి ఆగ్రహం ఎదుర్కొన్న రైతులకు మద్దతు లభించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** ప్రపంచ గొప్ప మేధావులలో ఒకరిగా, ప్రపంచానికే స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన్ రావులు పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకుని సోమవారం అంబేద్కర్ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని అంబేద్కర్ ప్రవచించిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగానే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆయన ఆశయాలను జనసేన పార్టీ తరుపున ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం



**రామబద్రపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** ఆరిక తోట గ్రామ రోడ్డు మీద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, విగ్రహానికి పూలమాలలు వేసిన గ్రామ సర్పంచ్. పెంకి భీమయ్య, మండల వైసిపి వైస్ ఎంపీపీ పెంకి. శేఖర్ బాబు, జిల్లామాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు. పెంకి సుధాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి ఆనందరావు మాదిగ ఆధ్వర్యంలో, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా సబ్బినస్పెక్ట్ కంది నీలమ హాజరై పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల నిమ్మన జాతుల ఆశా జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు.రే జేటి. అప్పారావు, జిల్లా ఎంఎఫ్ కార్యదర్శి. పెంకి బాబ్జి, జయశీల రాజు, రంజిత్, మండల ఎమ్మార్పీస్ నాయకులు. రాజు, చంటి, పండు రామకృష్ణ అప్పారావు సురేష్, అశోకు, బెనర్జీ పాపారావు రాజేష్ పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు దనంజయపై దాడిని ఖండించిన గురాన అయ్యలు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 14 , మేజర్ న్యూస్ :** ప్రభుత్వ స్థలం ఆక్రమణ పై ఫిర్యాదు చేసినందుకు.. రామభద్రపురం మండల జనసేన నాయకుడు మహంతి దనంజయ పై కత్తితో దాడి చేయడం దారుణమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు..మెడికవర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న దనంజయ్ ని సోమవారం అయ్యలు పరామర్శించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ దనంజయ పై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలం ఆక్రమణ పై ఫిర్యాదు చేసినందుకు దాడి చేయడం దారుణమన్నారు..దాడులకు, బెదిరింపులకు జన శ్రేణులు భయపడేది లేదని, కవ్వింపు చర్యలకు పాల్పడితే తిరగబడి తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు...జన సైనికులకు అండగా వుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు ఆదాడమోహన్ రావు, రాజేంద్ర , ఎంటి రాజేష్ , పిడుగు సతీష్ , ఎమ్ . పవన్ కుమార్ , భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా శాశ్వతంగా నిలిచిపోతారు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి వారని మార్కెట్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జ్ కుర్రోడు బంగారు రాజు అన్నారు. మండలంలోని కనిమెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నూతన విగ్రహా విష్కరణలో బంగార్రాజు తెదేపా నాయకులతో కలిసి సోమవారం పాల్గొన్నారు. అంబేద్కర్ ఆవిష్కరణ అనంతరం బంగారు రాజు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి దిక్సూచి వంటి వారిని రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుచు పోతాయి అన్నారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ రూపొందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు చిన్నం నాయుడు, ప్రసాదరావు, శంకర్రావు, తమ్మి నాయుడు, జలపారి శివ, ఈశ్వర రావు, సూర్యనారాయణ మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి



**చీపురుపల్లి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** తమకు వేతనాలు పెంచి జీవితాలను ఆదుకోవాలంటూ విఆర్ఎలు కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని విలేజ్ రెవెన్యూ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం లావేరు రోడ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి విలేజి రెవెన్యూ వర్కర్లుగా పనిచేస్తున్న తమకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. తమకు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, బీఎస్పీ నాయకులు సబ్బి సత్యనారాయణ, అద్దూరి కృష్ణారావు, మామిడి శ్రీనివాసరావు, దండి సూర్య నారాయణ, టి త్రినాధరావు ,బి ఆదినారాయణ, పి లక్ష్మణరావు, పెంట పైడమ్మ, టి శారద తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ స్ఫూర్తితో అత్యున్నత స్థాయికి ఎదగాలి: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం బ్యూర, ఏప్రిల్ 14 , మేజర్ న్యూస్ :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశం గర్వించే స్థాయికి ఎదగాలని కోరారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాన్ని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ జంక్షన్ (బాలాజీ జంక్షన్) వద్దనున్న బాబాసాహెబ్ విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జయంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్య ద్వారానే అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చునని స్పష్టం చేశారు. దీనికి అంబేద్కర్ మహనీయుని జీవితమే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఒక చిన్న కు గ్రామంలో అట్టడుగు వర్గంలో జన్మించిన అంబేద్కర్, విద్య ద్వారానే నేడు ప్రపంచ ప్రజల జేజేలను అందుకుంటున్నారని కొనియాడారు. విద్య, సమానత్వం, సాంఘిక న్యాయం, మహిళల హక్కుల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకోసం రూపొందించారని అన్నారు. నేడు బడుగు బలహీన వర్గాలకు విద్య, సమానత్వం, రిజర్వేషన్లు, వివిధ సంక్షేమ పథకాలు, హక్కులు అందుతున్నాయంటే, అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలవేనని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందడుగు వేయాలని మంత్రి కోరారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం దళితులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శనీయులని కొనియాడారు. తనకు ఎంపీ పదవి రావడానికి కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని చెప్పారు. కష్టాలు, ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అంబేద్కర్ జీవిత చరిత్ర స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఆయన భావాలు, ఆలోచనలు నిత్యం అనుసరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ అందరివాడని, దళితులు లేని గ్రామాల్లో కూడా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ స్వగ్రామం విఎన్ పురంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఢిల్లీలోని తన నివాసంలో గదులను సివిల్ సర్వీసులకు శిక్షణ పొందుతున్న పదిమంది తెలుగు విద్యార్థులకు కేటాయించడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అలాగే సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థిని అరుంధతికి భవిష్యత్తులో అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రకటించారు. బడుగు బలహీన వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి, వారిని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రామానందం, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు పి.చిట్టిబాబు, ఎస్.రామస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని కొనియాడారు. వివిధ దళిత, ఆదివాసి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బొంగ భానుమూర్తి, గంటాన అప్పారావు, ఆదాడ మోహన్రావు, నడిపేన వెంకటేష్, తుమ్మి అప్పలరాజు దొర, ఎం సూర్యచంద్రరావు, సిహెచ్ బంగారురాజు, బుడుమూరు శంకర్రావు తదితరులు మాట్లాడుతూ, అంబేద్కర్ జీవిత విశేషాలను, జాతి అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంఘాలు సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఫిర్యాదుపై తక్షణమే చర్యలు చేపట్టాలి



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** విజయనగరం మహిళా పోలీసు స్టేషను డిఎస్పీగా ఆర్.గోవిందరావు ఏప్రిల్ 14న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ డిఎస్పీ గోవిందరావును అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే కేసులు నమోదు చేయాలని, శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజలకు, విద్యార్థినులు, యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో శక్తి మొబైల్ యాప్ వినియోగించి, ఏవిధంగా పోలీసుల సహాయం, రక్షణ పొందవచ్చునో ప్రజలకు వివరించాలని డిఎస్పీ ఆర్.గోవిందరావును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.






## ఘనంగా అంబేద్కర్ కు నివాళి

నందిగాం: సూర్య ఏప్రియల్ 14. మేజర్ న్యూస్.

అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అనే కలను నిజం చేసిప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించి భారతావనికి దిక్సూచిలా దారి చూపిన గొప్ప రాజనీతిజ్ఞుడు మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తన 134 వ జయంతి సందర్భంగా నందిగాం మండల పరిషత్ ఆవరణ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,బండల అధ్యక్షులు పిన కాన అజేకుమార్ , మల్ల బాలకృష్ణ, కింగ్ , నాయకులు, కార్యకర్తలు , అంబేద్కర్ అభిమానులు దళిత సంఘ నాయకులు తరుపున ఘన%శీ% గా నివాళలు అర్పించారు. .పండగ వాతావరణం గా అంబేద్కర్ జయంతినందిగాం మండలం లో హరిదాసుపురం , పెంటూరు, బడగాం, నౌగాం, కణితి వూరు, గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు, పూల మాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు..

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టెక్కలి మేజర్ న్యూస్:14రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవన్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికిభారతీయ జనతా పార్టీ నాయకులు నివాళి అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,స్వాతంత్రోద్యమ వీరుడిగా...ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని. ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని అన్నారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్ లో, ఆది ఆంధ్ర వీధిలో ఉన్న విగ్రహానికి కూడా పార్టీ శ్రేణులు నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కో కన్వీన నడపూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిలు నేతింటి రాజారావు, శాసనపూరీ శ్రీను, ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు, నాగేంద్ర, ట్రెజరీ రాంబాబు, స్వచ్ఛభారత్ లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలు వేసిన ప్రజాప్రతినిదులు



కంచిలి, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ ):

డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా..కంచిలి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, ఆయన ఆశ సాధనకై యువత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగదీష్ పట్నాయిక్,పైల దేవదాస్ రెడ్డి మాదిన రామారావు,వజ్జ మృత్యుంజయరావు,జెడ్పిటిసి సభ్యులు ఇప్పిలి లోలాక్ష్మిక్రిష్ణారావు,బుడ్డెపు కామేష్ రెడ్డి కొల్లి ఈశ్వరరావు , యంఈఓ సప్పటి శివరాం ప్రసాద్,యంపిడిఓ వి తిరుమలరావు, బంగారు కురయ్య,మద్దిల బాస్కరరావు,గుమ్మడి రాందాసు,కొర్రాయి కురయ్య పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగొండు శంకర్**




శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అంబ ేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాల సందర్భంగా అంబేద్కర్ కళావేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ కాంశ్య విగ్రహావిష్కరణ ఆవిష్కరించి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక డా. బి ఆర్ అంబేద్కర్ అడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రజలందరికీ డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ జయంతి అంటే ప్రపంచం మొత్తం గర్వపడే రోజన్నారు. ప్రతి ఒక్కరికి హక్కు కల్పించారన్నారు. ప్రతి భారతీయడికి పవిత్ర గ్రంధం బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు. బాబా సాహెబ్ అంటే సత్యం, ఆత్మగౌరవం, ధైర్యం, ఆదర్శం అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ చరిత్ర పిల్లలకి తెలియాలని వివరించారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ జీవితం మనందరికీ ఆశయం, ఆదర్శం కావాలన్నారు. రాజ్యాంగం ద్వారానే సామాజిక పదవులు ఇవ్వడం, రిజర్వేషన్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతోందన్నారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాల్సిఉందన్నారు. జాతికి వెలుగునిచ్చిన మహనీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. డా.బి.ఆర్. అంబేద్కర్ విద్యార్థి దశలో అంటరానితనానికి గురయ్యారని, సమాజంలో అందరికీ సమానత్వం ఉండాలని ఆయన పోరాడారన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, న్యాయవాది అని అన్నారు. కార్యక్రమంలో 9.5 అడుగుల కాంశ్య విగ్రహం ఏర్పాటు చేసువడం చాలా గర్వకారణం అన్నారు. ప్రభుత్వం తరపున పాత విగ్రహం మార్చేందుకు సంకల్పించుకొవడం జరిగిందన్నారు, అంబేద్కర్ జీవిత చరిత్ర చదివితే ఆయన అనుభవించిన కష్టాలు మన హృదయాన్ని కలచివేస్తాయన్నారు, అటువంటి సమయంలో 9 డిగ్రీలు చదివిన వ్యక్తి ఆర్థిక వేత్త, సంఘ సంస్కార్త డా. బి ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యం 75 సంవత్సరాలు అయిన రాజ్యాగాన్ని పూజిస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తున్నారని, సంక్షేమ పథకాల్లో సగానికిపైగా బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందుకుని సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ప్రతి సంవత్సరం మనం జరుపుకోవడంకన్నా ఈరోజు 9 అడుగుల కాంశ్య విగ్రహం ఏర్పాటు చేసువడం చాలా సంతోషంగా ఉందన్నారు. టెక్కలిలో కాంశ్య విగ్రహం ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు దళిత నాయకులు శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలని కోరారు.

### ప్రపంచానికి మార్గదర్శకుడు
## బాబాసాహెబ్ అంబేద్కర్



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

ప్రపంచానికి మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని సర్పంచ్ ప్రతినిధి మొండేటి కూర్మారావు అన్నారు. ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పట్టిపీడిస్తున్న అసమానతలు అణిచివేతకు వ్యతిరేకంగా గళం విప్పిన పోరాటయోధుడు అంబేద్కర్ అన్నారు. విద్యతోనే సమాజ గతిని మార్చవచ్చని విశ్వసించిన అంబేద్కర్ ప్రపంచంలో ఎవరు చదవనాన్ని డిగ్రీలు సంపాదించడటంతో పాటు భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన దార్శినికుడు అన్నారు. స్త్రీల ఔన్నత్యానికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వాలు మరింతగా కృషి చేస్తూ సమాజంలో అట్టడుగు వర్గాలను ఉన్నత స్థితికి తేవాలని అన్నారు. భారతదేశంలో మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నవిరి ప్రసాద్, సవలాపురపు రాజా, నవిరి రవి, నవిరి రమేష్, సవలాపురపు కృష్ణ, దమ్మ శ్రీనివాసరావు, గోక శ్రీనివాసరావు, మొరం రమణమూర్తి, కామిరెడ్డి రమణ, ఎస్. బాలాజీ, ఎన్. గురుమూర్తి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా: బి.ఆర్ అంబేద్కర్

ఆమదాలవలస, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

భారత రాజ్యాంగ రూపశిల్పి, బహుముఖ ప్రజ్ఞశాలి, స్వతంత్ర సమరయోధులు, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ఆమదాలవలస నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. భారతదేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం పరిడవిల్లుతుందని, ఎవరు ఎన్ని చేసినా ఆయన ఆనాడు ముందుచూపుతో రాసిన రాజ్యాంగం నేడు ఈ దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. అంటరానితనం నిషేధం పై ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కుల వివక్షత పై అలుపెరుగని పోరాటం చేసి సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సువ్వారి అనిల్, అన్నెపు సూర్యనారాయణ, బొడ్డేపల్లి గోవిందరావు, వై.గోపాల్, విజయ్ రమణ, ఇల్లాకుల శ్రీను, తవిటిరెడ్డి, కిరణ్, ధర్మ, మోహన్ చౌదరి, సాయి, రాజశేఖర్, ధనుంజయ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం: కంచర్ల



పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజనుల ఆశాజ్యోతి, పీడిత వర్గాల మార్గదర్శి డా.బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగ పనిచేద్దామని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, కంచర్లవర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కెడబ్ల్యుజెడబ్ల్యుఏ) జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు, మిలీనియం హీరో ఉపేంద్రబాబులు పేర్కొన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం పెద్దూరులో నిర్మించిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.కంచర్ల, హీరో ఉపేంద్ర బాబులు మాట్లాడుతూ, సొంత గ్రామంలో ప్రపంచ మేధావి, స్వేచ్ఛ సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహ మహినిషి డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి రోజునే ఆయన విగ్రహాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఆయన చిత్రం చూసినా, ఆయన విగ్రహం చూసినా తెలియని శక్తి శరీరంలో ఉద్భవిస్తుందని.. అంతటి మహానుభావుని ఆశయ సాధనకోసం యువత నడుం బిగించాలన్నారు. పోరాడి సాధించాలనే ఆయన సూక్తిని మార్గదర్శకంగా తీసుకొని యువత చదువుల్లో రాణించాలన్నారు. పుట్టిన గ్రామానికి, దేశానికి ఉపయోగపడేవిధంగా తయారు కావాలన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహనిర్మాణంలో తాము భాగస్వాములు కావడం తమ పూర్వజన్మ శుక్రుతంగా భావిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహాయంగా ఏం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలోనే గ్రామని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. హీరో ఉపేంద్రబాబు మాట్లాడుతూ, డా.బీఆర్ అంబేద్కర్ జీవితం విద్యార్థులకు ఒక విద్యా నిధి అన్నారు. ఆయను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు. చరిత్రలో నిలిచిపోయిన డా.బీఆర్ అంబేద్కర్ పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ పునికి పుచ్చుకోవాలన్నారు. పీడిత ప్రజలు ఎక్కడైతే స్వేచ్ఛగా, స్వాతంత్రంగా తిరుగుతారో ఆనాడే మనం డా.బీఆర్ అంబేద్కర్ కి నిజమైన నివాళి అర్పించినట్టు అని చెప్పారు.

తమ పెద్దూరు గ్రామంలో ఆ మహనీయుని రూపం, విగ్రహంగా నిర్మాణం కావడం, ఆ కార్యక్రమానికి తాము రావడం తన జీవితంలో మరువలేని సంఘటన అన్నారు. డా.బీర్.అంబేద్కర్ స్ఫూర్తితోనే ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నామని. వాటిని మరింత విస్తరించనున్నామని అన్నారు. అంతా కలిసి ఉంటే ఆ బలం అన్నింటికంటే శక్తివంతంగా ఉంటుందని.. అలాంటి బలమే డా.బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు, సూచనలు, ఆశయాలన్నారు. వాటిని ఆదర్శంగా తీసుకొని ముందుకి సాగాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఎల్లం నాయుడు మాట్లాడుతూ, పెద్దూరులో దళితుల ఆశాదీపం డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి ముందు వచ్చి, చక్కటి వాతావరణంలో ఆయన జయంతి రోజునే ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం విగ్రహ దాతలు, డా.కంచర్ల అచ్యుతరావు, మిలీనియం హీరో ఉపేంద్రబాబులను ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శివ, వాల్మీకి, నరేంద్ర, నిర్మల, గ్రామంలోని దళి సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జోగారావు సారధ్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్వతీపురం స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలిసి మాజీ శాసనసభ్యులు జోగారావు పార్వతీపురం ప్రధాన రహదారి 13వ వార్డు ఇందిరా కాలనీ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జై భీమ్ అని పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దాడిది పీడిత అన్నగారి న వర్గాల ఆరాధ్యులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో నిర్వహించుకోవడం నిజంగా తమ అందరికీ గొప్ప గర్వకారనంగా ఉందని తెలిపారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అంబేద్కర్ ఆసియా సాధనకు అనుకూలంగా పరిపాలన సాగిస్తే నేడు కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా రెడ్బుక్ పాలన కొనసాగిస్తూ ప్రజలను తీవ్రంగా వేధిస్తు అరాచక పాలనను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల మూడు మండలాలు పురపాలక సంఘం వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ యిందుపూరు గుణ్ణేశ్వరరావు, ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, జడ్పిటిసిలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, మండలాలు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాముల నాయుడు, జిల్లా పార్టీ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర విభాగాల ప్రతినిధులు, కౌన్సిలర్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



పాలకొండ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పడాల భూదేవి ఆదేశాల మేరకు మాజీ పట్టణ అధ్యక్షుడు గుమ్మిడి సింహాద్రి ఆధ్వర్యంలో పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఫోటో కి పూల మాలలు వేసి కేక్ కట్టింగ్ చేసి మీటయిలు పంచి వేడుకలు ఘనంగా జరిపారు అనంతరం సింహాద్రి మాట్లాడుతూ విశ్వ విజ్ఞాని చదువుల రారాజు నిమ్న జాతుల ఆరాధ్యుడు బహుజన హక్కుల సాధకుడు స్త్రీ హక్కుల సాధకుడు భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు చొంగ శివానంద్ నీటి సంఘ మాజీ అధ్యక్షులు మజ్జి జయశంకర్ మాజీ శ్రీ కోటదుర్గ గుడి చైర్మన్ శాశపు శర్వారావు మాజీ సర్పంచ్ కర్నెన గణేష్ టీడీపీ కార్యకర్తలు గోవింద రాము, జగన్, దేవ్ మహీంద్రా మోహన్ తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



గరుగుబిల్లి,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్: మండల పరిషత్తు అభివృద్ధి కార్యా లయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయం సిబ్బంది ఎన్ కులశేఖర్, బెంకిలి శ్రీనువాసరావు,గుంట్రెడ్డి కృష్ణప్రసాద్,అలజంగి శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ డిఇ కే. నాగేశ్వరావు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ ఏం చేశారు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ పోరాట కృషి ఫలితంగా ప్రజలకు సమానత్వం అన్ని రకాల హక్కులు, చట్టాలు సంక్రమించాయని అన్నారు. అంటరానితనం రూపుమాపారన్నారు. ఈ మేరకు అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలక దేవానంద్ మాట్లాడుతూ, అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రామాల్లో ప్రచారం చేయాలని, కమిటీలు వేసి అంబేద్కర్ జీవన శైలి పై యువతలో స్ఫూర్తి నింపే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ వికాస పరిషత్ నాయకులు పత్తిక లక్ష్మయ్య, కురుపాం కాంగ్రెసు కోఆర్డినేటర్ అడ్డంకుల చిన్నారావు, కోర్ కమిటీ సభ్యులు నిమ్మక హరి గోపాల్, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ఏ.వెంకటరావు, మాజీ జడ్పిటిసి అలజంగి భాస్కరరావు, ఉపాధ్యాయులు బొరిగి తిరుపతిరావు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల ద్వారానే బలహీనవర్గాలకు న్యాయం



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): దేశంలో బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కాపాడడం, అతను ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ద్వారానే ఎస్సీ, ఎస్టీ ,బీసీల హక్కులు ముందుకు వెళతాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ వై నాయుడు, జి ఎల్ పురం మండలం నాయకులు మండంగి శ్రీను తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం, బొద్దగూడ గ్రామం లో అంబేద్కర్ జయంతి సభ సందర్భంగా మాట్లాడారు. ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధపడాలని తెలిపారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ, అంబేద్కర్ ఆశయాలను కాలరాయాలని చూస్తుందని, రాజ్యసభ సాక్షిగా బిజెపి నేత అమిత్ షా అంబేద్కర్ అని నినదించవద్దు,దేవుడిని పూజించండి అనడం ద్వారా రాజ్యాంగం పై వారికున్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. అంబేద్కర్ దేశంలో ప్రజల మధ్య భిన్నత్వంలో ఏకత్వంకోరుకున్నారని, బిజెపి మాత్రం ప్రజలను కులాలుగా, మతాలుగా విభజించాలని చూస్తుందని విమర్శించారు. కావున అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం,అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే రిజర్వేషన్లు కాపాడుకుంటూ ముందుకు వెళ్లగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మండంగి శ్రీహరి, కిల్లక రాంప్రసాద్,కోలక దినేష్, కోలక గిరి, మండంగి విజయ, మండంగి చార్మి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి., పోలీస్ అధికారులు,సిబ్బంది ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటల్లో అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడని అని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యుదయం కోసం, కుల నిర్మూలన కోసం ఎంతగానో పాటుపడ్డారని, దళితుల, గిరిజనులు, బహుజనులు సామాజిక హక్కుల కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి అని, ఆయన సేవలు నేటి తరాల వారికి ఆదర్శం అన్నారు. అంబేద్కర్ దేశ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో వసుధైక కుటుంబంలా కలిసిమెలిసి జీవించాలనే దృఢ సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించారని, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను



కల్పించిన మహనీయుడు అని కొనియాడుతూ, గొప్ప విద్యావంతుడుని ఆయన అనేక డిగ్రీలు పొందారన్నారు. ఆయన స్ఫూర్తిని, త్యాగనిరతిని, ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా ఎ ఆర్ డిఎస్పి , థామస్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆదాం, ఎస్ బి ఎక్స ఇన్స్పెక్టర్ రమేష్ ,ఏ ఆర్ ఆర్ఐలు నాయుడు,రాంబాబు, ఆర్ఎస్ఐ లు, ఎస్ ఐ లు, ఎస్బీ, డిసిఆర్బి, ఏఆర్ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తాసిల్దార్ ఎన్. శేఖర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబ్కేదర్ 134 జయంతి




**పాలకొండ, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్):** ఆర్ట్స్ సంస్థ, పెద్దపేట కార్యాలయంలో డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి కూన ప్రమీల , ఆనెపు రామకృష్ణ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్, నూక సన్యాసిరావు ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ హాజరై మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞశాలి అణగారిన, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ అని శ కూన ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనెపు రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు గొప్పవని ఆయన మార్గం అణగారిన వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకం అని బోధించు, స్వీకరించు, పోరాడి చదువును శక్తివంతమైన ఆయుధంగా భావించాలని యువతకు మంచి స్ఫూర్తినిస్తూ.. ఆయన మార్గంలో నడవాలని తెలిపారు. నూక సన్యాసిరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ గొప్ప యోధుడని సమాజంలో పట్టిస్తున్న అసమానితులపై పోరాటం చేసి విజయం సాధించారు అని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గంలో నడవాలని, ఆయన స్ఫూర్తి తీసుకుని యువత విజయం వైపు పయనించాలని, ఆర్ట్స్ సంస్థ ద్వారా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలకు అత్యుత్తమంగా పని చేసిన మహిళలకు అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద పేట పంచాయతీ కార్యదర్శి సంజీవరావు , రాజేశ్వరి , స్వప్న ,.కృష్ణ నీటి వినియోగ దారుల సంఘం ఎఫ్‌పిఒ కోఆర్డినేటర్ నూక అనూప్, సీఈవో శంకర్ రావు, భట్లు, నాయుడు, సందీప్ అందరూ సీఈవో మరియు ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మక్కువలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మక్కువ, ఏప్రిల్ 14, (మేజర్ న్యూస్) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మక్కువలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన మక్కువలో వైసిపి నాయ కులతో పాటు టిడిపి నాయకులు సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జన్మదిన నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు , టిడిపి నాయకులు డాక్టర్ పి మల్లేశ్వరరావు తమ బృందంతో కలిసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి ఒక గొప్ప దిశానిర్దేశం చేసిన మహానుభావులని అన్నారు. ఆయన సూచించిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆశయాలను గౌరవిద్దాం



**పాచిపెంట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు పీడిక రాజన్న దొర సూచించారు. మండలంలో పలు గ్రామాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మోసూరు గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు పీడిక రాజన్న దొర అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బి ప్రమీల, తాసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది, ప్రతి దళితవాడలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మరియు వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు పీడిక రాజన్న దొర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎంపీపీ బి ప్రమీల, వైసిపి పార్టీ మండల అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, వైసిపి నాయకులు దోల బాబ్జి, పాచిపెంట వీరం నాయుడు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్:** అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా త్రినాథ స్వామి ఆలయంలో అర్చకులు వెంకటరమణ గురుస్వామి, పద్మనాభగురుస్వామి ఆధ్వర్యంలో భక్తులు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు త్రినాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ గురుస్వామి మాట్లా డుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో గురు స్వాములు వెంకటబాబు రావు స్వామి, శంకర్రావు స్వామి, వెంకటేశ్వర స్వామి, దుర్గాప్రసాద్ స్వామి,గుంట్రేడ్డి కృష్ణప్రసాద్,యేగి రెడ్డి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గరుగుబిల్లి,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మం డల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు మండల బిజెపి అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్, బీజేపీ నాయకులు తుమ్మగుంట శంకర్రావు(రాము), తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో బిజెపి అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా పనిచేశారని, అదేవిధంగా మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉద్దవోలు సత్యనారాయణ,కలిశెట్టి నరసింగరావు,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ కంచర్ల



**గరుగుబిల్లి,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దూరు గ్రామం లోని శ్రీఉమా మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉపకార చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు కుటుంబ సమే తంగా ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈసందర్భంగా శ్రీఉమామల్లేశ్వర స్వామి ఆలయంలో డాక్టర్ కంచర్ల అచ్యుతరావు దంపతులతో పాటు కుమారుడు మరియు వర్ధమాన సినీ హీరో కంచర్ల ఉపేంద్రలు రుద్రాభిషేక ముతో పాటు ప్రత్యేక పూజలు జరి పారు. ఈసందర్భంగా శ్రీఉమామల్లే శ్వర స్వామి ఆలయ అర్చకులు చీకటి మల్లేష్ తోపాటు, చీకటి సాంబశివరావుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం డాక్టర్ కంచర్ల అచ్యుత రావు కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదములను అందజేశారు. అనంతరం ఉపకార చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ తన స్వగ్రామమైన పెద్దూరు గ్రామంకు నిరంతరం ఏదో ఒకటి చేయాలన్న తపనతో ఎప్పటికప్పుడు సామాజిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. అదేవిధంగా ఉపకార చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక మరియు సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నా రు. ప్రస్తుతం చేపడుతున్న కార్యక్ర మాలను ఇంకా విస్తరించడం జరు గుతుందని ఈసందర్భంగా డాక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు.

## ప్రకృతి సేద్యంలో నవధాన్యాల సాగు



**పాచిపెంట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** నేలతల్లి బాగుకోసమే భూసారాన్ని పెంచే ఒక కొత్త శాస్త్రం నవధాన్యాల సాగు అని ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ కే ప్రకాష్ అన్నారు. మండలంలో కొత్తవలస గ్రామంలో కోటికి పెంట రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు ఆధ్వర్యంలో నవధాన్యాల మిశ్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలను సాగు చేసి భూమిలో కలియ దున్నటం వలన భూ సారం పెరుగుతుందని తెలిపారు. మామూలు పచ్చిరొట్ట విత్తనాలతో పోలిస్తే నవధాన్యాల సాగు ఒక సరికొత్త శాస్త్రం అని తెలిపారు. ఆకు పచ్చని మొక్కలు అన్నీ కిరణాలు సన్యాసయ్యాక క్రియ అనే ప్రక్రియ ద్వారా స్వయం పోషకాలుగా తమ ఆహారాన్ని తామే తయారు చేసుకుంటాయని అన్నారు. భూమిలో జీవ వైవిధ్యం పెంచడం ద్వారా ఇది సాధ్యమని తెలిపారు. రకరకాల వేరు వ్యవస్థలు భూమిలో ఉండి అనేక రకాల సూక్ష్మజీవులకు ఆవాసంగా మారుతాయని తద్వారా భూమిలో జీవ వైవిధ్యం పెరిగి మృత్తిక మెరుగుపడి నీటిని పోషకాలను నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. కలుపు ఉధృతి తగ్గుముఖం పట్టి ఎండకు గాలికి వర్షానికి సారవంతమైన మట్టి నష్టపోకుండా చేసి భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడమే ఈ పీఎండీఎస్ నవధాన్యాల సాగు ప్రాముఖ్యత అని తెలిపారు. కాబట్టి రైతులందరూ ప్రస్తుతం పడుతున్న వర్షాలకు దుక్కి దున్ని నవధాన్యాలు వేసి మే నెలాఖరులోగా ఎలాంటి పంటలనైనా వేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం క్లస్టర్ ఇన్చార్జ్ కర్రీ శ్రీనివాసరావు, గురువినాయుడుపేట క్లస్టర్ ఇన్చార్జ్ సూర్యారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాచిపెంట లక్ష్మణ్ మరియు ఎల్ టు సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ముంబైలోని చైత్య భూమి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



**పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముంబైలోని చైత్య భూమి వద్ద బాబు సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి ఆయన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు గాంచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువరానివన్నారు. బడుగు, బలహీన, అనగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత రాజ్యాంగంలో ఈయన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈయన దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పార్వతీపురం కోర్టులో అంబేద్కర్ చిత్ర పటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మనదేశాన్ని తీర్చిదిద్దడంలో డా.అంబేద్కర్ కృషి ఎనలేనిద అని పేర్కొన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి మార్గ దర్శిగా రాజ్యాంగం నిలవడానికి ప్రధాన కారకులు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని చెప్పారు. అంబేద్కర్ న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా దేశానికి చేసిన ఎనలేని సేవలను వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయ అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుమ్మ లక్ష్మీపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీవరం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల చరిత్ర అధ్యా పకురాలు శ్రీవాణి మరియు సత్యారావు, ప్రదీప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చరిత్ర అధ్యాపకురాలు శ్రీవాణి విద్యార్థులకు అంబేద్కర్ యొక్క కృషిని, అంబేద్కర్ జీవితాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు.




## అంబేద్కర్‌కు నివాళులర్పించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** భారత భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. డా. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్ర పై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ఒక ముఖ్య సాధనమని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి అందుకోవాలన్నారు. దానితో సాధించిన విజయాలతో సమాజానికి తిరిగి ఇవ్వడం నేర్చుకోవాలన్నారు. ఏప్రిల్ లో ముగ్గురు మహనీయుల జయంతి జరుపుకున్నామని తెలిపారు. సమాజానికి ఒక గొప్ప దిశానిర్దేశం చేసిన మహానుభావులను అన్నారు. జిల్లాలో ఎస్ సి, ఎస్ టి జనాభా ఎక్కువ ఉందని అంబేద్కర్ స్పూర్తితో మంచి విజయాలు దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఇంటర్ ఫలితాల్లో సాంఘీక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు 71 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారన్నారు. పదవ తరగతిలో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని అశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి రోజు నుండే ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య, ఆర్థిక, సామాజిక రీత్యా ఎదగాలని పిలుపునిచ్చారు. బాలికలు కనీసం 18 సంవత్సరాల వరకు చదవాలని ఆయన కోరారు. విద్యార్థులు బాగా చదువుతూ మేటి పార్వతీపురం మన్యం జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం డి గయాజుద్దీన్, వెలుగు ఏపిడి వై సత్యం నాయుడు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా.టి జగన్ మోహన్ రావు, జూనియర్ కళాశాల ఉపన్యాసకులు ఏ రాజు, జిల్లా బిసి సంక్షేమ అధికారి అప్పన్న, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గొడబ ప్రభాకర రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమంతా గౌరవిద్దాం అని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల కేంద్రాల్లో సోమవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ స్మృతికి నివాళులర్పిస్తున్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని తెలిపారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు మనమంతా కలిసి కృషి చేద్దానన్నారు. దళితుల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుపాం తెదేపా మండల కన్వీనర్ కొండయ్య, ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కే. నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, ఎస్ఎంసి చైర్మన్ రాజేష్, దూలికేశ్వరరావు, అనిల్ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విసినిగిరి నోరు అదుపులో ఉంచుకో: వైసీపీ నాయకులు



చీపురుపల్లి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని వైసీపీ నాయకులు హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ తమ నాయకుల కోసం ఒళ్ళు బలుపు ఎక్కి మాట్లాడు తున్నావంటూ వైస్సార్సీపీ నాయకులు కోసిరెడ్డి రమణ, గవిడి సురేష్, తలచిట్ల రాము, బూరాడ మహేష్, సీతారాం, కంచుపల్లి అశోక్, నాగచైతన్య, వెంకీ ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేసే శ్రీనివాసరావు తమ నాయకులు పై అవాకులు, చవాకులు పేలితే నాలుక చీరేస్తాం అంటూ ప్రతి దాడికి దిగారు. ఇష్టం వచ్చినట్టు తప్పుడు మాటలు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే స్థాయి పెరిగిపోదని, తానేమిటో, తన స్థాయి ఏమిటో ప్రజలఅందరికి తెలుసన్నారు. నియోజకవర్గం లో కాదు, గ్రామం లో కాదు కనీసం తన వార్డులో వార్డు మెంబెర్ గా గెలవలేని వ్యక్తి స్థాయిని మరచి వైసీపీ నాయకులను విమర్శలు చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీనివాస్ నడుపుతున్న సొంత లాడ్జి క్రింద జనసేన పార్టీ ఆఫీసు పైన లాడ్జ్ లో రోజు వ్యభిచారం చేయిస్తున్న విషయం తెలిసిందే, అలాగే గతంలో నువ్వు ఎందరో అమ్మాయిలు పెళ్లి అయిన స్త్రీలను జీవితాలు మోసం చేశావు గతంలో ఒక అమ్మాయి చీపురుపల్లి పోలీసుస్టేషన్ లో కంప్లంట్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. సొంత తమ్ముడి ఆస్తి కాజేసి అన్యాయం చేసిన చరిత్ర నీదని విమర్శించారు. అలాగే నువ్వు జీవిఆర్ కాలేజ్ పక్కన ఉన్న దేవాలయం భూమిని వేరే జిరాయితీ సర్వే నెంబర్ వేసి కొంతమందికి అమ్మిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. వైసీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు భూ కబ్జా చేసారని అంటున్నావు కదా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఇలాంటి చదువు, సంస్కారం లేని 5వ తరగతి చదువుకునే వ్యక్తికి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఇవ్వడం వలన జనసేన పార్టీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయే దుస్థితి నెలకొందని కొంతమంది జనసేన నాయకులు చెప్పుకొంటూ బాధపడుతున్నారని, ఇకనైనా జనసేన అధిష్టానం ఇలాంటి వ్యక్తులను పార్టీఇంచార్జ్ పదవి నుండి తొలగించి మంచివాళ్ళకి చదువుకున్న వాళ్ళకి ఇచ్చి పార్టీకి కొంతైనా మంచి జరిగేటట్లు చూడాలని వారు కోరారు, అలాగే చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు శ్రీను లాంటి నాయకులని పక్కన పెట్టుకొని సమావేశాలకు హాజరు అయితే తమవంటి నాయకులకు చెడ్డపేరు వస్తుందని, దయచేసి రాజకీయాల్లో ఇలాంటి చీడపురుగుని దూరంగా ఉంచాలని కోరుతున్నామన్నారు. మళ్ళీ ఇంకో సారి ఇలాంటి తప్పుడు మాటలు, వ్యక్తి గత విమర్శలు చేస్తే జి.అగ్రహారం మహిళలు చేతిలో తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం



బాడంగి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పూడి వలస గ్రామంలో ఎస్సీ ఎస్టీ జేపీసీ జిల్లా కన్వీనర్ గర్భాపు రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ ఐ జే తారకేశ్వరరావు మరియు గర్భాపు రమేష్ లు ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు కుల మత ప్రాంతాలకు అతీతంగా దేశంలో గల పౌరులందరూకు దేశంలోని సంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం అని దానికి అనుగుణంగా మనమంతా ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ రెడ్డి తిరుపతి నాయుడు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నవధాన్యాలను సాగు చేసి భూమి సారవంతాన్నీ పెంచాలి



బాడంగి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: రైతులంతా నవధాన్యాలను సాగు చేసి భూమి సారవంతమును పెంచాలని కోరుతూ మండలంలోని భీమవరం గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులందరికీ అవగాహన కల్పిస్తూ సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం టి తులసి మరియు ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సిహెచ్ గౌరమ్మ గ్రామ పెద్దలు తిరుపతిరావు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు గ్రామంలో గ్రామ సభను ఏర్పాటుచేసి రైతులందరకు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని రైతులందరికీ అవగాహన కల్పించారు కషాయాలతోనే రైతులంతా వ్యవసాయం సాగు చేయాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐ సి ఆర్ పి టి .కుమారి రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి స్ఫూర్తిదాయకం




రామభద్రపురం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క 134వ జయంతి పురస్కరించుకొని రామభద్రపురం తాసిల్దార్ కార్యాలయ సముదాయములో ఎమ్మార్వో ఆకుల సులోచన రాణి. అంబేద్కర్ కి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో సంపద విజ్ఞానం సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలని ఆయన ముఖ్య ఉద్దేశం అని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దూరు శ్రీనివాస్ రావు.అలాగే డిప్యూటీ తాసిల్దార్ కె గిరిధర్ రావు అలాగే సీనియర్ అసిస్టెంట్ చౌక్కాపు శ్రీరామనాయుడు. రామభద్రపురం ఈవో. ఏ శ్రీనివాసరావు .మరియు విఆర్ఓ. కె ఆనందరావు .బి సింహాచలం. పక్కి వసంత. చింతల లక్ష్మి.పాలకొండ శైలజ చింతల లావణ్య వీఆర్ఏ సంఘం అధ్యక్షులు కల్మటి రాజారావు.మొదలగు కార్యాలయాల సిబ్బంది అందరూ పాల్గొని అత్యంత వైభవంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క విగ్రహానికి పూలదండాలు వేసి ప్రాంగణాన్ని పచ్చ తోరణాలతో అలంకరించి అత్యంత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించడం జరిగింది

## ప్రారంభమైన ఉపాధి హామీ పథకం పనులు



బొబ్బిలి ఏప్రిల్ 14: మేజర్ న్యూస్: బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కూలీల కోసం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రతినిధి బొడ్డల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ 300 రూపాయలు అందేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పొట్నూరి యశోదమ్మ, వార్డ్ సభ్యులు మంతిని మంగమ్మ, చిన్న అమ్ములు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన: మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



చీపురుపల్లి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ విమర్శించారు. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సోమవారం నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పాలన ప్రజలకు అందిస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలతో జాతీయ నిర్మాణంలో పాటుపడదాం, ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదా మన్నారు. ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో సామాజిక న్యాయాన్ని, దేశ సమగ్రతను చాటి చెప్పిన వ్యక్తన్నారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి, మహిళలపై దాడులు, ఎక్కడ చూసినా విపక్షాలపై దాడులు, చిన్నపిల్లలపై అత్యాచారాలు, అరాచకం, ప్రతిపక్ష సోషల్ మీడియా పై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరుచుకొని అరాచకాలు ఆపకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మీసాల వరహాల నాయుడు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వంశీ, ఎంపీటీసీ గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, పాండ్రంకి వాసు, గవిడి సురేష్ , అద్దురి కృష్ణ, డి. రాము, ప్రభాత్ కుమార్, కృష్ణ, దబ్బాడ ఆనంద్, దన్నాన కన్నయ్య, ఆర్. కనకరాజు, పి.గణేష్, వెంకీ, నాగచైతన్య పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి



చీపురుపల్లి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే భారతదేశం అవిచ్ఛిన్న భూభాగంగా ఉందని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పాటు పడుతుందని, శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు సారధ్యంలో చీపురుపల్లి నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం, రామచంద్రుడు, గవిడి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ కోటలో గ్రామసభ



లక్కవరపుకోట, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కెఱు పార్వతి ఆధ్వర్యములో సోమవారం గ్రామ సభ నిర్వయించారు ఈ సందర్భముగా కార్యదర్శి జానకి స్వరూప గ్రామాభివృద్ధికి సంబందించిన ఎజెండాను చదివి వినిపించారు గ్రామానికి కావాల్సిన మౌలిక సధుపాయిలు గ్రామాభివృద్ధి ప్రణాలిక పై చర్చించారు ఈ కార్యక్రమములో బాగంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ గ్రామస్థులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మెంటాడ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా తిరిగిపాటు జండా ఎగరవేసి సామాజిక సమసరతకు నేతృత్వం వహించిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మండలం కార్యాలయంలోనూ వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వడ్డీ జనార్దన్ రావు, దళిత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి వడ్డీ చిన్నారావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో ప్రజా ప్రతినిధులతోనూ వివిధ శాఖల మండల అధికారులతోనూ అంబేద్కర్ విగ్రహాలకు ఎస్సై సీతారాములు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు వివిధ దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడిని , దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదని ప్రతి పౌరుని నైతిక అభివృద్దే దేశ అభివృద్ధని నొక్కి వక్కాడించిన మహానుభావుడని , ఆశయాలను ఆచరణలో పెడితే మహనీయులవుతారని నిరూపించిన గొప్ప మేధావని ఆయనను కొనియాడారు. ప్రతి విద్యార్థి ఆయన ఆశయాలను విజయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు శంకర్రావు, అచ్చం నాయుడు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు వాడవాడ లా ఘనంగా జరిగాయి. అందులో భాగంగా వీ.టి.అగ్రహారం బీసీ కాలనీలో అంబేద్కర్ వాదులు అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు అక్కడ స్థానికంగా ఉంటున్న హాస్టల్ విద్యార్థులను పిలిపించి అంబేద్కర్ గారికి జై భీమ్ నినాదాలు చేయించారు అందులో భాగంగా కాలనీలో అంబేద్కర్ వాదులు అంబేద్కర్ గురించి క్లుప్తంగా కొన్ని కొన్నిమంచి మంచి వాక్యాలు విద్యార్థులకు తెలియపరిచారు అంబేద్కర్ తన బాల్యంలో చదువుకోవటానికి పడిన ఇబ్బందులు, కష్టాలు అన్ని పిల్లలకు వివరించారు. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు గురించి ఒకరు ఒకరుగా చెప్పుకొస్తూ ఆనాడు అంబేద్కర్ భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించారనీ రాజ్యాంగం రాయడానికి ఆయన ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారన్నారు. రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాల గురించి ఎన్నో హక్కులను పొందుపరిచారనీ ఆనాడు ఆయన చిందించిన రక్తం ఈరోజు మనందరి పాలిట రాజ్యాంగంగా వెలిసిందన్నారు. ప్రతి విద్యార్థికి చదువు ఒక ఆయుధం కావాలనీ ఈ చదువు వలన సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయన్నారు. మరి ముఖ్యంగా యువత సమాజానికి ఎంతో అండగా నిలవాలనీ యువత చదువుకొనుట వలన సమాజంలో పేదరికం అనేది నిర్మూలమవుతుందన్నారు. ప్రతి పేదవాడు చదువుకొని ఎంతో ఉన్నతమైన శిఖరాలు అవరోదించాలని రాజ్యాంగంలో పొందుపరిచారనీ ఈనాడు మనము అనుభవిస్తున్న ఈ ఉద్యోగాలు, స్వేచ్ఛ అంతా ఆయన మనకు ప్రసాదించిన వరము అనుకోవాలన్నారు. యూవత చదువుకొనుట వలన తన బంగార భవిష్యత్తుకు మంచి బాటలు వేయగలుగుతారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కొలనీ పెద్దలు చంద్రరావు మాస్టర్, సున్నపు రామకృష్ణ, బాను, లక్ష్మణరావు, రవిచంద్ర, గోకరాజు, ప్రభాకర్, మరియు వై. పి. రాజు పాల్గొన్నారు అనంతరం స్వీట్స్ పంచుకొని కార్యక్రమం ముగించుకొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి వేడుకలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** మండలములో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ 134 వ జయంతి వేడుకలు దళిత సంగాలు వివిధ రాజకీయ నాయకుల ఆ ధ్వర్యములో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా ఆయా గ్రామాలలో గల అంబెడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గల అంబెడ్కర్ విగ్రహానికి సర్పంచ్ కెఋ పార్వతి అచ్చరావు ల ఆధ్వర్యములో దళిత సంగం సభ్యులు గిరడ వెం కటరావు పెద్ద సురిదేముడు తది తరులు పూల మాలలు వేసి ని వాళులు అర్పించి జై భీం నినా దాలు చేశారు సిపిఎం పార్టీ నాయకులూ గాడి అప్పారావు తర్ణి వెంకటరమణ తదితరులు నివాళు లు అర్పించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కోన మోహన్ ఆద్వర్యములో మండల జమిటీ నాయకులూ పాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్బంగా అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్ సి ఎస్ టి బి సి కులాలకు రిజర్వేషన్స్ కల్పించి మహిళల హక్కులు కోసం పార్లమెంట్ లో బిల్లు పెట్టి అది ఆమోదం పొందక పోవడంతో తన న్యాయశాఖ పదవికి రాజీనామా చేసిన మహెూన్నత వ్యక్తిఅని వక్తలు కొనియాడారు అన్నివర్గాలకు సామజిక న్యాయం లభించాలి అని తపన పడిన గొప్పవ్యక్తి అని రాజ్యాంగ రచనా కమిటి అధ్యక్ష బాధ్యతలు తీసుకొని కమిటీ సభ్యులు రాజ్యాంగ రచనలో సరిగ్గా పాల్గొనక పోతే తానే ఆ భాద్యత తీసుకుని రాజ్యాంగాన్ని రచించిన ప్రపపంచ మేధావి గా పేరొకొన్నారు ఈ దేశంలో అణగారిన అలాగే మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్

**నెల్లిమర్ల, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేయ నున్న నేపథ్యంలో 11న విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడ నున్నట్లు విజయనగరం టౌన్ డివి జన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి త్రినాథరావు చెప్పారు. మొయింట్ నెన్స్ పనుల్లో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మలు కొట్టడం, సాంకేతిక సమస్యలు పరిష్కరి స్తామని చెప్పారు. ఫలితంగా కొండవెలగాడ, చంద్రమ్మపేట, టెక్కలి, ఎల్ ఎన్ పురం, తుమ్మల పేట, చిన బూరాడపేట, పారసాం, గెద్దపేట, భూపాలపురం, ఆనం దపురం, తాళ్లపూడిపేట, పెద బూ రాడపేట గ్రామాలకు 15న ఉదయం 10 గంటలు నుంచి సా యంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు చెప్పారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాడంగి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలో 134వ డా.బి.ఆర్ అంబేద్కం జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని డొంకిన వలస ఫైర్ స్టేషన్లో అగ్నిమాపక అధికారి రామ సూర్యారావు, టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు దిక్సూచి అని అటువంటి వ్యక్తి భారతదేశంలో జన్మించడం మన అదృష్టమని ఆయన అడుగుజాడల్లో మనమంతా నడుచుకోవాలని వారన్నారు అదేవిధంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలోన పాలవలస గౌరు, బాడంగిశాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు దుర్గా ప్రసాద్ పిండ్రంగి వలస ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, వాడాడ గ్రామంలో మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏ సురేష్ఆధ్వర్యంలో తదితర గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు, చిత్రపటమునకు వేరు వేరుగా వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామని వారంతా అన్నారు.


## పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**పూసపాటిరేగ, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్:** మండలంలోని చోడమ్మ అగ్రహారం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచ్ కొత్తకోట శ్రీరాములు అన్నారు .మండలంలోని చోడమ్మ అగ్రహారం సర్పంచు కొత్తకోట శ్రీరాములు జరిగింది. సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ పంచాయితీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీరాముల స్పష్టం చేశారు. పంచాయతీలో మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్య నిర్వహణపై ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీని అభివృద్ధి పథంలో నిలిపేందుకు అసంపూర్ణంగా ఉన్న సిసి రహదారులతో పాటు కాలువ నిర్మాణాల పనులు చేపడుతున్నట్లు గ్రామ సభలో వెల్లడించారు. ఉపాధి హామీ పనుల నిర్వహణలో పూర్తిస్థాయిలో పనులు కల్పించకపోవడంపై సర్పంచ్ శ్రీరాములు అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక బడ్జెట్లో పంచాయతీకి రూ 3 కోట్లు కేటాయింపు ప్రతిపాదనలు చేసినప్పటికీ 20 లక్షల మాత్రమే పనుల వినియోగానికి



కేటాయింపులు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ రాజ్యాంగ సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్రావు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకాలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** విజయనగరం పట్టణంలోని కంటోన్మెంట్ రెల్లివీధి లో జరిగిన బాబాసాహెబ్ 134వ జయంతి వేడుకలకు జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ భావిభారత నిర్మాణంలో ముఖ్యమైన రాజ్యాంగ నిర్మాణ బృందం లో అంబేద్కర్ కీలకంగా వ్యవహరించారని అన్నారు. కృషి, పట్టుదల, అంకితభావం, అణగారిన వర్గాల పట్ల ఆప్యాయత కలిగినటువంటి మహెూన్నత వ్యక్తి బాబాసాహెబ్ అన్నారు. యువత ఆ మహనీయుని బాటలో పయనిస్తూ లక్ష్యాలను అందుకోవాలని అన్నారు. అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహిస్తున్న వడ్డి పోలమ్మ యువజన సంఘ సభ్యులను అభినందించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జనసేన నాయకులు పత్తి గిల్లి వెంకటరావు, ఎర్నాగుల చక్రవర్తి, గంట్ల పుష్ప కుమారి,రాయిన అప్పలనాయుడు, సంపత్ ఈశ్వర రాజు, బుగత పోతన్న,ఎర్నింటి నరసింగరావు, లంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీను,గంద్రేటి సురేష్, ముని లక్ష్మణరావు, చిన్నారావు, విశ్వ, కనకల అప్పలరాజు, తెలుగుదేశం నాయకులు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి పైడిరాజు, బీజేపీ నాయకురాలు గండికోట శాంతి, కంటోన్మెంట్ రెల్లి వీధి చెందిన వడ్డీ పోలమ్మ యువజన సంఘం సభ్యులు సి.హెచ్. యోగి, వి.కుమార్, పి.గిరి, పి.సురేష్, దిలీప్ కుమార్, జి.సూర్య, పి.రంజిత్ కుమార్, పి.సురేష్ కుమార్, ఏ.వెంకటేష్, డి.ఉదయ్, బంగారి ప్రభు, ఎన్.తరుణ్, టి. శశి కుమార్, డి.మనోజ్, పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు డాక్టర్ అంబేద్కర్‌కి భారతావని రుణపడి ఉండాలి



**బొబ్బిలి ఏప్రిల్ 14: మేజర్ న్యూస్:** భారతావనికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి తద్వారా పౌరులందరికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం కలిగేలా దారి చూపిన ఆ మహనీయుని కి యావత్ దేశ ప్రజానీకం నిరంతరం రుణపడి ఉంటున్నదని రోటరీ జిల్లా చైర్మన్ ,కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. సోమవారం భారత రత్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ 134 వ జయంతి నేపథ్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి రోటరీ ప్రతినిధులు, కారుణ్య సంస్థ సభ్యులు, ట్రిబుల్ యెస్ వృత్తి విద్యా కళాశాల విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు ,క్లబ్ అధ్యక్షులు సింధ్రీ శ్రీనివాసన్ విద్యార్థులకు భారత రాజ్యాంగం పుస్తకాలు, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితం గా పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో జె సి రాజు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జరుపుకుంటున్న ఈ సంవత్సరమే ఆయన రాసిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవటం గొప్ప చారిత్రక సంఘటన అని అన్నారు. రాజ్యాంగం భారత దేశ జాతీయ గ్రంథం,దేశ పవిత్ర గ్రంథం, దేశ నియమ ,నిబంధనల మార్గదర్శని,దేశ ప్రజల ఉమ్మడి ఆస్తి రాజ్యాంగం. చదువు కున్న దేశ పౌరులుప్రతివారు రాజ్యాంగాన్ని తప్పని సరిగా చదవాలన్నారు. రాజ్యాంగాన్ని గురించి తప్పని సరిగా తెలుసుకోవాలన్నారు. రాజ్యాంగం గురించి తెలియక పోవటం అంటే ఆదేశ ప్రజలకు వారి హక్కులు, అవకాశాలు, భాధ్యతలు తెలియకపోవటమే నని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ తన శ్రమను ప్రస్తావిస్తూ నా సర్వస్వం రాజ్యాంగ నిర్మాణం కోసం ధార పోసాను.. నేను భౌతికంగా మీకు దూరమైనా సరే ,రాజ్యాంగ రూపంలో ఎప్పుడు మీతోనే ఉంటాను అని చెప్పిన మాటలను బట్టి ప్రతివారు రాజ్యాంగాన్ని చదవాలన్నారు. అప్పుడే అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాసలను, విలువలను, దేశ ప్రజాస్వామ్యం సంరక్షణకు తెలుసుకోవచ్చు అని, అదే మనం ఆ మహనీయుని ఇచ్చే నివాళులని అన్నారు.కార్యక్రమంలో రోటరీ, కారుణ్య సంస్థల ప్రతినిధులు శ్రీ హరి, కృష్ణ మోహన, శివకాంత్, గౌరి శంకర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనధికారిక మద్యం పట్టివేత



**పూసపాటిరేగ,ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలోని కొల్లుపేట గ్రామంలో అనధికారిక మద్యం గొలుసు దుకాణాన్ని నిర్వహిస్తున్న వారిపై దాడి చేయగా, అదేవిధంగా పూసపాటిరేగ మండలంలోని కోనాడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొప్పెర్ల సరిహద్దు బహిరంగ ప్రదేశంలో మద్యాన్ని సేవిస్తుండగా భోగాపురం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులను నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు.భోగాపురం మండలం కొల్లుపేట గ్రామానికి చెందిన ఓ మహిళ అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తుండగా ఆ మహిళ దుకాణం నుంచి 180 ఎంఎల్ పరిమాణం గల 8 మద్యం సీసాలను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పూసపాటిరేగ మండలంలోని కోనాడ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కొప్పెర్ల గ్రామ సరిహద్దు ప్రాంతంలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తుండగా వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన మద్యం సీసాలతో పాటు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వారిపై కేసుల నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. గ్రామాల్లో అనాధికారమద్యం దుకాణాలను నిర్వహించిన, పరిధిలో దాటి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా అటువంటి వారిపై చర్యలు తప్పవని ఎస్సై చంద్రమోహన్ హెచ్చరించారు.ఈ దాడుల్లో సిబ్బంది చంద్రమోహన్, మహేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



**చీపురుపల్లి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** నిక్షయ పోషణ యోజన భాగంగా క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లును కర్లం పి హెచ్ సి వైద్యాధికారిని యమ్ శ్రీలక్ష్మి సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని కర్లాం పీ హెచ్ సీ లో నేషనల్ ట్యూబర్క్యులోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రాంలో భాగంగా నిక్షయ పోషణ యోజన కార్యక్రమం వైద్య అధికారి ఎమ్. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో పీ హెచ్ సి పరిధిలో ఉన్న 11 మంది టీబీ వ్యాధి గ్రస్తులకు ఎలర్ట్ ఇండియా సంస్థ వారు పోషక విలువలు కలిగిన ఆహార పదార్ధాలు వైద్య అధికారి శ్రీలక్ష్మి చేతులు మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం టీబీ వ్యాధి సోకిన వారికీ మంచి మందులతో పాటు, పోషక విలువలు కలిగిన గోధుమ పిండి 3 కేజీలు, బియ్యం 3 కేజీలు, కంది పప్పు కేజీ, వేరుశెనగ పలుకులు కేజీ, బెల్లం 500 గ్రాములు ఆహారాన్ని సరఫరా చేస్తుందన్నారు. వీటిని క్రమం తప్పకుండ తీసుకొంటూ మందులు సక్రమంగా వాడినట్లయితే వ్యాధి చాలా త్వరగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ పి.రాణి, టీబీ సూపర్వైజర్ లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి




**నెల్లిమర్ల, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు పేర్కొన్నారు. నెల్లిమర్ల పట్టణంలోని డాక్టర్ బి అంబేద్కర్ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీతో పాటు నెల్లిమర్ల నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబ శివరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, వైసిపి ఎస్సీసెల్ అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు.

**బిజెపి ఆధ్వర్యంలో:** పేట పంచాయతీ పరిధి దీపిల్లిపేటలో బిజెపి నెల్లిమర్ల అధ్యక్షులు బూర్లె శ్రీధర్, మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు చందక గోవిందరావు, ఆల్తి నల్లిబాబు, నాయకులు నడిపేన నారాయణ మూర్తి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 14: మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన కోరారు. మం డల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సవ సమాజం, వివక్షతలేని సమాజం కోసం భారతరాజ్యాం ద్వారా ఆశించాలన్నారు. భారతరాజ్యాంగ స్పూర్తిని ప్రతీ ఒక్కరూ కాపాడుకోవాలని తెలియజేశారు. దేశానికి మంచి రాజ్యాంగాన్ని అందించిన మహనుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేజరు పంచాయతీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, తెలుగుదేశం నాయడుకు చింతల రామకృష్ణ, టీడీపీ వ ఎండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, తెలుగుదేశం నాయకులు రాము, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ఆకుల సులోచనారాణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గిరిధర్, రామభద్రపురం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దూరు శ్రీనివాసరావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరాములునాయుడు, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆరికతోట గ్రామంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు రెండు వాహనాలు సీజ్





**లక్కవరపుకోట, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** ఏప్రిల్ మండలము లోని బీమాలి గుండా అలమండ సంత నుంచి పశువుల అక్రమ రవాణా చేస్తున్న రెండు వాహనాలను అడ్డుకుని 12 పశువుల్ని ఎల్ కోట ఎస్ ఐ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు నిబంధనలకు విరుద్ధంగా వాహనం లో అధిక పశువులను 3 కంటే ఎక్కువ తరలిస్తున్నారు అలాగే పశువులకు నీరు దాన ఏర్పాటు చేయకుండా ఒకదానిపైకి ఒకటి పడిపోయేలా హింసిస్తు పిఠాపురం వరకు తరలించడానికి ప్రయత్నిస్తున్నారని వీటన్నిటిని పరిగనలోకి తీసుకుని కేసు నమోదు చేసి ఎల్ కోట వెటర్నరీ డాక్టర్ వద్ద వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షన కేంద్రానికి పంపించామని ఎస్ ఐ తెలిపారు అయితే వాస్తవానికి వాటిని ఎక్కడికి పంపించారు అనేది తెలుపలేదు ఏవైతే వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా 6 పశువుల్ని ఒకే బొలెరా లో తీసుకు వచ్చారో అదే బొలెరా వాహనాల్లో మళ్లి 6 పశువుల్ని ఒక్కో బండిలో ఎక్కించి తీసుకు వెళ్లడం జరిగింది పశువుల్ని పట్టు కున్న పోలీసులు వాటిని సురక్షితంగా పంపేలా చర్యలు తీసుకోక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి .వీటిని కబేళాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఏప్రిల్ 14: మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు సోమవారం ఎమ్మెల్యే బేబినాయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే బొబ్బిలి పట్టణం పాత షుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఉన్న క్రీడాప్రాంగణంలో యువతీ యువకులతో కలిసి మొదటగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం, సీనియర్ అథ్లెట్ మరియు ఎందరో యువతకు పోలీస్, ఆర్మీ సెలక్షన్లకు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చే శ్రీ రావు శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా వారిని సన్మానించారు. తదుపరి 3వ వార్డులో కౌన్సిలర్ శ్రీ బొత్స సురేష్ ఆధ్వర్యంలో వార్డు ప్రజల మధ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అలాగే ఎమ్మెల్యే బేబినాయన చేతులమీదుగా బట్టలు పంపిణీ చేసారు. ఎస్బీఐ బ్యాంకు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పూలమాలలు వేశారు.

# అంబేద్కర్‌కు నివాళులర్పించిన తహశీల్దార్



**బొబ్బిలి, ఏప్రిల్ 14: మేజర్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్ర పటానికి తహశీల్దార్ ఎం. శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలు ఐక్యంగా జీవించడానికి ప్రపంచంలో ఎక్కడా లేని గొప్ప రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మేధావి అని అన్నారు. కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, వీఆర్వో లు, సిబ్బంది పాల్గొన్నారు.



## శబరిమలై సన్నిధిలో టిడిపి నాయకులు

ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలానికి చెందిన రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, మునగవలస పంచాయితీ టిడిపి నాయకులు, శ్రీ ధర్మశాస్త్ర స్టోన్ క్రషర్ ప్రోప్రైటర్ బాగాది రామినాయుడు, కొరపాం గ్రామపంచాయతీ సర్పంచ్ చేపాన సత్తిరాజు, కొర్లకోట టిడిపి నాయకులు గొండు రవికుమార్ తదితరులు సోమవారం శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా కేరళ రాష్ట్రంలో పంబా నది తీరాన స్వామివారి దర్శనాన్ని అక్కడ రాష్ట్ర ప్రభుత్వం కనిపించింది. ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి జన్మదినంతో స్వామి వారి ఆలయాన్ని తెరిచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఈ సందర్భంలో అయ్యప్ప స్వామి దర్శించుకునేందుకు ఆమదాలవలసకు చెందిన టిడిపి నాయకులంతా కలిసి బయలుదేరారు. శబరిమలైలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప కరుణ, కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై నిత్యం ఉంటూ, పాడిపంటల అభివృద్ధి చెందేలా, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.

## 'సామాన్యుడికి పదవులు అంబేద్కర్ వల్లే సాధ్యమైంది'



మెలియాపుట్టి. ఏప్రిల్ 14. మేజర్ న్యూస్....

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రతీ గ్రామంలో పండుగ వాతావరణంలో జరపడం సంతోషనీయమని పాతపట్నం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండలం గోప్పిలి ,గోకర్ణ పురం గ్రామాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ...రాజ్యాంగ బద్ధమైన పదవులలో సామాన్యులు ఉన్నారంటే అంబేద్కర్ కారణమని కొనియాడారు. అదే విధంగా ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు సలాన రాఘవరావు, సర్పంచ్ ఎస్ రవికుమార్, మండల అధ్యక్షుడు రవి, పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్య, ఎం సాయమ్మ, ఎస్ .నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



టెక్కలి మేజర్ న్యూస్:14

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా టెక్కలి మండలం ఒలియాసాగరం గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసి ఆ మహనీయుని సేవలను స్మరించు కుంటూ నివాళులు అర్పించిన మన టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన జీవితమంతా సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, విద్యావ్యాప్తి, చిన్నతనంలోనే కులవ్యవస్థ వల్ల ఎదురైన వివక్షను తట్టుకుని, విద్యను ఆయుధంగా ఆయన ఆశయాలను నేటి యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాలి మండలం టిడిపి మాజీ పిఎసిఎస్ టెక్కలి మండల అధ్యక్షుడు బాగాది శేషగిరి రావు , తెదేపా నందిగాం మండల అధ్యక్షుడు పినకాన అజయ్ కుమార్ టెక్కలి నియోజకవర్గం టిడిపి, జనసేన ,బిజెపి మిత్రపక్ష నేతలు, కుల సంఘాల నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సముద్రతాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన బ్రాహ్మణతర్లా విద్యార్థులు.




పలాస,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్.

సముద్ర తాబేళ్లు సంరక్షణ కేంద్రాన్ని విద్యార్థులు సందర్శించారు.పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు.. జాతీయ హరితదళ క్లబ్ (ఎన్జీసీ),జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ (జెఆర్సీ) ఆధ్వర్యంలో..వజ్రపుకొత్తూరు మండలం, మెట్టూరులో గల అటవీశాఖ మరియు ట్రీ ఫౌండేషన్ ఇండియా సంయుక్తంగా నిరహిస్తున్న ఆలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు.ముందుగా విద్యార్థులు తీరంలోని వ్యర్థాలను సేకరించి బీచ్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన హేచరిలలో పొదిగిన ఆలివ్ రిడ్లీ తాబేళ్ల పిల్లలను వజ్రపుకొత్తూరు ఏబిఓ టి.తిరుపతి రావు,ట్రీ ఫౌండేషన్ వాలంటీర్ షేక్ ఖాసిం సమక్షంలో సముద్రంలోకి విడిచి పెట్టారు.మత్స్య సంపద పెరుగుదలకు ఈ తాబేళ్ల ప్రాధాన్యతను,వాటి సంరక్షణ ఆవశ్యకతను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ.రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు,ఉపాధ్యాయునిలు జి.పద్మ, బి.సుధా కుమారి పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

-ప్రపంచ మేధావిగా గుర్తింపు

-అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆమదాలవలస ఎమ్మెల్యే, శాసనసభ పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంతో నేటి సమాజంలో అందరికీ సమన్యాయం దక్కుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు అమలు చేయడంతో ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా జీవించే హక్కు కలుగుతుందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వారి జీవన ప్రస్థానం స్ఫూర్తిదాయకం అన్నారు. చిన్నత నంలోనే కులవివక్ష , అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని, ఉన్నత విద్య అనే ఆయుధంతో అవమానాలను గెలుపుకు సోపానాలుగా మలచుకొని ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించార న్నారు. ఒక ప్రముఖ న్యాయవాది, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, అన్నిటినీ మించి భారత రాజ్యాంగ రూప అన్ని రంగాలలో గొప్ప విజయాన్ని సాధించిన మహనీయుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆర్థిక వేత్తగా గొప్ప సంస్కరణలు చేసి, దేశ సమగ్రతను కాపాడుతూ, సామాన్య పౌరునికి స్వేచ్ఛ,సమానత్వం, నడుచుకోవాలని సూచించారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో మాత్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి అందించే సేవలు చిరస్మరణీయమని, భారతదేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు.

## అంబేద్కర్ కు నేచర్ సేవ్ సొసైటీ సభ్యుల ఘన నివాళి...



నరసన్నపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ : నరసన్నపేట నేచర్ సేవ్ సొసైటీ కార్యాలయంలో భారత దేశ రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సొసైటీ అధ్యక్షులు లుకలాపు రంజిత్ కుమార్ మరియు సంఘం సభ్యులు.కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కోరుకొండ శాంతరావు, రుక్కు శ్రీరాంమూర్తి , ఎన్ని శ్రీధర్ ,మల్లేసు,కోరుకొండ మోహన్, వెలమల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ రూపకర్త, బహుముఖ

## ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి .**



శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: భారతదేశ రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.అర్. అంబేద్కర్ గారి 134వ జయంతి పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సేవలను స్మరిస్తూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి అందించిన బహుముఖ ప్రజ్ఞా శాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియా డారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలు,సామాజికంగా,రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి డా.బి.ఆర్. అంబేద్కర్ కారణమన్నారు.కడు పేదరికంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలించాలని అహర్నిశలు కృషి చేసిన కృషీవలుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.డా. బి. ఆర్ అంబేద్కర్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల్లో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, సీఐ శ్రీనివాస్, అర్ఐ నర్సింగ రావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి




శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలను స్మరిస్తూ స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## పెదగదిలి జంక్షన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి**

ఆరిలోవ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతివేడుకలు సందర్భంగా సోమవారం జీవీఎంసీ 12వ వార్డు, పెదగదిలి జంక్షన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ పార్లమెంట్ సభ్యులు, శ్రీముతుకుమిల్లి, శ్రీభరత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు, టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంటరీ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి ఏడువాకు సన్యాసిరావు,ఒమ్మిపోలరావు, గాడి సత్యం నాయకులు,కార్యకర్తలు, జనసేన, బీజేపీ, నాయలకులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు పండుల రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, మరియు పార్టీ నాయకులు..పేదలకు దుస్తులు పంపిణీ చేసిన వైఎస్ఆర్సిపి నేతలు..గొల్ల బాబు రావు ఎంపీ పాయింట్స్పేదల జీవితాల్లో వెలుగులు నిలిపిన వ్యక్తి అంబేద్కర్..అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో లేకుండా చేయాలని చేస్తున్నారు..అంబేద్కర్ ఆశయాలను వైఎస్ జగన్ కొనసాగించారు..రెండు లక్షల 75 వేల కోట్ల రూపాయలను ప్రజల ఖాతాల్లో నేరుగా జగన్ వేశారు..అధికారులకు వచ్చిన తర్వాత చంద్రబాబు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదు.అంబేద్కర్ స్మృతి వన నిర్వహణను ప్రభుత్వమే నిర్వహించాలి..వరుదు కళ్యాణి ఎమ్మెల్సీ పాయింట్స్ భారతదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంది అంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే.భారతదేశంలో లౌకిక రాజ్యాంగా ఉంది అంటే అది అంబేద్కర్ వలనే..సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు..ముందుచూపుతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ కృషి చేశారు..ఆయన ఆశయాలను వైయస్ జగన్ అమలు చేశారు..అంబేద్కర్ ఆశయాలను చంద్రబాబు తుంగలో తొక్కారుపండుల రవీంద్రబాబు ఎమ్మెల్సీ పాయింట్స్రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం మాయమవుతుంది..రాజ్యాంగాన్ని కూడా నిర్వహణకు ఇచ్చే రోజుల కనిపిస్తున్నాయి..అంబేద్కర్ విగ్రహ నిర్వహణను ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.అంబేద్కర్ స్మృతి వన నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలి..ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు తైనాల విజయ్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, కార్యాలయంపర్యవేక్షికులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చంద్ర, పార్టీ ముఖ్య నాయకులు కొండా రాజీవ్ గాంధీ, రవిరాజు,ఫరూఖీ,జహీర్ అహ్మద్, కృష్ణం రాజు,మొల్లి అప్పారావు అల్లంపల్లి రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధులు మంచా మల్లేశ్వరి, జిల్లా అనుబంధ విభాగా అధ్యక్షులు పెడాడ రమణి కుమారి , మారుతి ప్రసాద్, కర్రీ రాంరెడ్డి, సేనాపతి అప్పారావు, దేవరకొండ మార్కండేయులు, కొండారెడ్డి, పార్టీ నాయకుల మధుసంపతి,పత్తిపాడు వెంకటలక్ష్మి, పతివాడ కనకరాజు, వానపల్లి ఈశ్వరరావు , పెంద్ర అప్పన్నతదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోదీ పాలన



విశాఖపట్నం, డాబాగార్డెన్స్, ఎల్ ఐ సి కూడలి సోమవారం ఏప్రిల్ 14 వ తేదీఆయన పేరు పలికే హక్కు బీజేపీకి లేదుసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వీ సత్యనారాయణ మూర్తిరాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ ప్రపంచం మానవుడని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి ప్రపంచం వ్యాప్తంగా నేడు అంబేద్కర్ జయంతి వేడుకల రూపంలో కనిపిస్తుందని పేర్కొన్నారు. అయన సేవలకి గుర్తింపుగా లండన్ లైబ్రరీలో కారల్ మార్క్స్ విగ్రహంతో పాటు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం గుర్తు చేశారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్ ఐ సి ఆఫీస్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదాన్ని భుజాలకు ఎత్తుకున్న కేంద్రంలోని బీజేపీ పాలకులకు అంబేద్కర్ పేరు ఉచ్చరించే అర్హత లేదని పేర్కొన్నారురాజ్యసభ సాక్షిగా అంబేద్కర్ పేరు పలకడం కంటే దేవనామస్మరణ చేస్తే పుణ్యమైనా వస్తుందని కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల్లో అంబేద్కర్ అంటే వారికి ఉన్న చులకన భావం వ్యక్తం అవుతోందని గుర్తు చేశారుఅంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా పాలన సాగుతున్నదని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని లేకుండా చేసి మనువాద సిద్ధాంతాన్నే రాజ్యాంగంగా మార్చాలనేది బీజేపీ ఎత్తుగడగా ఉందని తెలిపారు.దీనికోసం నిరంతరము ప్రయత్నం చేస్తోందన్నారుఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనువాదానికి వ్యతిరేకంగా అన్ని శక్తులు కలసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, సి ఎన్ క్షేత్రపాల్ సమితి సభ్యులు ఎం ఏ బేగం, ఎన్ నాగభూషణం,ఎ దేముడమ్మ, బి పుష్పలత, ఎ ఆదినారాయణ, పి నారాయణరావు, ఎన్ సూరిబాబు, టిఎస్ఎన్, ఎన్ అప్పన్న, యు నాగరాజు, ఎం శ్రీనివాసరావు, శేఖర్, హేమంత్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో పోర్ట్ హాస్పిటల్ ను రక్షించికుంటాం

**-సిఐటియు పోర్టు ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ**



విశాఖపట్నం పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని సొంత నిధుల తోటే అభివృద్ధి చేయాలని మెరుగైన నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని కలియుగం డాక్టర్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని గత 196 రోజుల నుండి పోర్ట్ హాస్పిటల్ వద్ద నిరసనలు జరుగుతున్నాయి అందులో భాగంగా ఈరోజు అంబేద్కర్ జయంతి రోజు టెంట్ వద్దే అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది అనంతరం యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడానికి అలాగే దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ రంగాన్ని నిర్మించాలని అంబేద్కర్ గారు కోరుకున్నారు. కానీ నేడు దానికి భిన్నంగా ప్రభుత్వం రంగానంతటిని కారు చావగ్గా ప్రైవేటు వారికి ధారాధత్నం చేస్తున్నారు అందులో భాగంగా పోర్ట్ హాస్పిటల్ కూడా వేల కోట్ల రూపాయలు ప్రజల ఫ్రెండ్స్ తో ప్రతి సంవత్సరం వందల కోట్ల లాభాలు సంపాదిస్తున్న కార్మికులకు వైద్య సేవలు ప్రైవేటుపరం చేయాలని ఆలోచన చాలా దుర్మార్గం అయింది. అంబేద్కర్ గారి స్ఫూర్తితో ఆస్పటల్ దర్శకంచుకునే వరకు మా పోరాటం కొనసాగుద్ది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జక్కాన సత్యనారాయణ, కేస్ కుమార్ నాయుడు శంకర్రావు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్. అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలి

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



నర్సీపట్నం, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :పాత బైపిరెడ్డిపాలెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొడ్డేపల్లి జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారుఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ1920లో కోలంబియా, లండన్ విశ్వవిద్యాలయాలకు వెళ్లిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఆయన సతీమణి రమాబాయి చేసిన త్యాగం గొప్పదన్నారు. పూణేలో తాను చదువుకునే రోజుల్లో అంబేద్కర్, రమాబాయిల విగ్రహాలు ఎక్కువగా కనిపించేయని పేర్కొన్నారు. మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారుఅంబేద్కర్ ఆశయాన్ని గుర్తుచేస్తూ చంద్రబాబునాయుడు ప్రతిభాభారతి, బాలయోగిని స్పీకర్ స్థాయిలో కూర్చోబెట్టడం జరిగిందని తెలిపారు. నర్సీపట్నం ప్రాంతంలో డాక్టర్ సుధాకర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని జీవించిన వ్యక్తి అని, దురదృష్టవశాత్తు మాస్క్ అడిగినందుకే ఆయనను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పేరుతో నర్సీపట్నం ప్రాంతంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారుఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి గవిరెడ్డి రెడ్డి వెంకటరమణ, బైపిరెడ్డిపాలెం శ్రీను, యాదగిరి దాసు, జల్లూరు రాజా, పెద్దపుడేపల్లి మరియు పాత బైపిరెడ్డిపాలెం అంబేద్కర్ యూత్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ చిత్రపటంతో భారీ ర్యాలీ

నర్సీపట్నం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: మాకవరపాలెం యువసేన ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ అల్లంపల్లి శిరీష. వెంకటరమణ మొట్టమొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లంపల్లి శిరీష న్యాయము సమానత్వము అంటరానితనం నిర్మూలానికి ఆయన ఎన్నో ఉద్యమాలు చేశారని . ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు ద్వారా ప్రజలు ఈరోజు ప్రతిఫలాలు అనుభవిస్తున్నారని తెలిపారు . సాయంత్రం మాకవరపాలెం గ్రామంలో అంబేద్కర్ చిత్రపటంతో కోలాటాలు డప్పుల డాన్సులతో భారీ ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ, లత్సారావు,సాంబ అంబేద్కర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్ఞాన భాస్కరుడు అంబేద్కర్ జయంతి వేడుకలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. అందరూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతిని కాంక్షించిన అంబేద్కర్ జ్ఞాన సముద్రం అని, జ్ఞాన భాస్కరుడు అని కొనియాడారు. ఏవో . ముని రామకృష్ణ మాట్లాడుతూ గాంధీ – అంబేద్కర్ ల సిద్ధాంతాలు, ఆశయాలు, మునిసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసిన తీరు ప్రశంసనీయం అన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ . గేదెల రవి మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పౌరుడు ఆ మహనీయుని స్ఫూర్తితో సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు మాట్లాడుతూ ఆ చూపుడు వేలు రాజ్యాంగ శాసనం, ఆ చూపుడు వేలు ప్రశ్నించే గొంతుకు ఆసనం, విద్యార్థులు విద్యను అభ్యసించిన తర్వాత గొప్ప సేవాభావంతో సమసమాజం నిర్మాణం కోసం పాటుపడాలి అన్నారు. అసోసియేట్ డీన్ కె.రమణ వెనుకబడిన తరగతుల వారికి,



అణగారిన కులాల వారికి విద్య అందుతుంది అంటే ఆయన అపారమైన కృషి ఫలితమేనని, అందరూ చదువుకుంటే సమాజం బాగుపడుతుంది అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. వి.సింహాచలం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడితే సామాజిక వ్యవస్థ బాగుంటుంది. విద్యార్థులు మంచి మార్గంలో నడిచి మీ తల్లిదండ్రులకు మరియు విశ్వవిద్యాలయానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



రణస్థలం, లావేరు మండలల్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి జయంతోత్సవం సందర్భంగా పైడిభీమవరం, నెలివాడ, పతివాడ పాలెం, రణస్థలం, అప్పాపురం మరియు గుమ్మడం గ్రామాల్లో ఆ మహనీయుని విగ్రహాలకి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కుప్ప రఘునాథ్ రావు గారు ముఖ్య అతిథిగా, దళిత మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు దత్తి గోవింద, సీనియర్ నాయకులు దుక్క ఆదినారాయణ, పల్ల నీలయ్య, కుప్పిలి పైడిరాజు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి లండ చిన్నబాబు, మండల ఉపాధ్యక్షులు బోనేలా పరశురామ్, లింగాల రమణ, మండల ప్రధాన కార్యదర్శి సోమాదుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



ఆమదాలవలస, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నేతాజీయూత్ సహకారంతో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజారిపేటలో చలివేంద్రంను స్థానిక ఎస్సై సనపల బాలరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టి పెట్టుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలను యువత తరచూ చేస్తుండాలని తెలిపారు. ఈ ప్రాంతంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నందున వచ్చి పోయే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపకరిస్తుందని వివరించారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వేసవికాలం దృష్ట్యా పట్టణంలో రద్దీ జంక్షన్ల వద్ద ఇటువంటి చలివేంద్రాలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్ను, కిల్లి సతీష్, సిహెచ్ కృష్ణ, మదన్, యస్వంత్, సిద్ధు, సుమంత్, సంతోష్, ప్రశాంత్, అశోక్, విక్రమ్,రామకృష్ణ ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కశింకోట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్‌బీ

మండలంలోని గ్రామ గ్రామాన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కశింకోట బజార్ వీధిలో గల అంబేద్కర్ విగ్రహానికి కశింకోట సీఐ అల్లుస్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ తనయుడు పీల శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, కోన గంగరాజు, దొమ్మేటి సత్యారావు, బోని గణేష్, ఆళ్ల వెంకట అప్పారావు, పావడ సన్యాసిరావు, శివలెంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవం



శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:

పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమాలు ఏప్రిల్ 8వ తేది నుంచి 22 వ తేదీ వరకు ఐసీడీఎస్ ప్రాజెక్టు, శ్రీకాకుళం లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగం న కిశోరి బాలికలతో 38, 39, 40 వార్డుల మెర్జింగ్ అంగన్వాడి కేంద్రం లో ర్యాలీ జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూనపాలెం సెక్టార్ సూపర్వైజర్ యోగేశ్వరీ గారు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఏరియా లబ్ధిదారులు పాల్గొన్నారు

## డా.అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు....



మర్రిపాలెం, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నగర కాంగ్రెస్ డీ సి సి అధ్యక్షులు అద్దాల వెంకట వర్మ రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ఉత్తర పరిధి తాటిచెట్లపాలెం సంజీవయ్య కాలనీ లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పద్మిని చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి సీ సి అధ్యక్షులు వర్మ రాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాలకు సమానంగా అందేలా రూపొందించారని, ఆయన నవభారత రాజ్యాంగ నిర్మాణానికి, అంటరానితనం నిర్మూలనకు ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర భారతదేశానికి న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు శ్రీకాకుళం ఇంచార్జి గాదం మహేష్ , ఓబీసీ సెల్ చైర్మన్ కరణం రామ్మోహన్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, డా .అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సేవా సంఘం వారు నిర్వహించిన ఆటల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు

## విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



కళాశాల ద్వారా లో 69 మంది విద్యార్థులకు ఉద్యోగాలువిశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకళాశాల ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ రి సహకారంతో ఇటీవల క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ ఇంటర్వ్యూలలో సోమవారం కళాశాల నుంచి 69 మంది విద్యార్థులు ఎంపికై ఉద్యోగ అవకాశాలను పొందారు ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ. 2.4 లక్షల వేతనంతో ఉద్యోగాలు లభించనున్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ జి. సత్యనారాయణ మరియు ప్రిన్సిపాల్ డా.జి.వి. ప్రదీప్ వర్మ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాన్ని చూసి వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఇంటర్వ్యూలను కళాశాల డీన్ %జఃజ% వర్మ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ టీం సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రిక్షా కార్మికులకు చీరలు దుప్పట్లు రేజేటి మారుతి వితరణ



కశింకోట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్‌బీ

సమాజ సేవకుడు, మారుతి పీఠం ఉపాసకులు శ్రీమన్ రేజేటి రామాచార్యులు తనయుడు రేజేటి మారుతి పుట్టినరోజు సందర్భంగా కసింకోట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వద్ద వందమంది రిక్షా కార్మికులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాథ్, దాకారపు శ్రీనివాసరావు, వేగి వెంకటరావు, బర్ల దుర్గారావు, రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ శిల్పి బి.ఆర్ అంబేద్కర్

ఆమదాలవలస, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగ శిల్పి బి.ఆర్ అంబేద్కర్ బాటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ విధానాలను కొనసాగిస్తుందని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని తెలియజేశారు. అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందారని, ఆయన రాసిన రాజ్యాంగంతో భారతదేశం, ఇతర దేశాలకు మార్గదర్శకం అయిందని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి మహొన్నత వ్యక్తి అంబేద్కర్.

**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.**



పలాస,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్.

ప్రపంచ మేధావి మహొన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కొనియాడారు.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులు,అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేసి వారిలో ఆత్మ గౌరవాన్ని నింపిన ఘనత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు దక్కిందని అన్నారు. కొన్ని సామాజిక వర్గాలు అభద్రతాభావం,నిరంతర భయంతో జీవనం సాగిస్తున్న రోజుల్లో అంబేద్కర్ వారి అభ్యున్నతికి కృషి చేశారని,మూఢనమ్మకాలు చాందస భావాలు నిర్మూలనకు జ్యోతిరావు పూలే తరువాత అంబేద్కర్ గొప్ప సేవలందించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో దువ్వాడ శ్రీకాంత్,లొడగల కామేశ్వరరావు,గాలి కృష్ణారావు, బడ్డ.నాగరాజు,పైల చక్రధర్,టంకాల రవిశంకర్ గుప్త సప్ప.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత అంబేద్కర్

**బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి**



టెక్కలి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:

రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత పేదల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక బ్రిలియంట్ స్కూల్లో అంబేద్కర్ జయంతి ని టీచర్లు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్ అంబేద్కర్ అని నినాదాలు చేశారు.

# బాబాసాహెబ్ అందరివాడు ..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**

నరసన్నపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉమ్మడి ప్రయోజనాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సృష్టించిన రాజ్యాంగము దిక్సూచి అని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పౌరులు అందరూ కృషి చేయాలని, బాబాసాహెబ్ అందరి వాడని దేశ భవిష్యత్తును ఊహించి సమగ్ర రాజ్యాంగఫలాలను ప్రజలందరికీ అందించేందుకు, రాజ్యాంగ రూపకల్పనలో విద్యా ఉద్యోగ రాజకీయ సామాజిక హక్కులను కల్పించి సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, వికసిత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం, స్వర్ణాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని, మెరుగైన సమాజం కోసం, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం సామాజిక అభివృద్ధిలో భాగస్వాములై సమున్నత ఆశయాలతో సమిష్టి



కృషితో ముందుకు సాగాలని రాజ్యాంగ నిర్మాత ఆశయాలు సిద్ధింప చేయాలని ఎమ్మెల్యే రమణమూర్తి పిలుపునిచ్చారు. నేటి ఐకమత్యానికి భారత రాజ్యాంగమే ప్రధాన కారణమని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అందరము దానికోసం కృషి చేద్దామని, బాబాసాహెబ్ కు జై భీమ్ లు తెలియజేసిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ టిడిపి నాయకులు, దళిత సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## “త్రైత సిద్ధాంత భగవద్గీత “ఇందూ ధర్మ ప్రచారం..



నరసన్నపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :

శ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని సోమవారం నరసన్నపేట మండలము లోని ముద్దాడపేట, గోనేపేట గ్రామాల్లోత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్దాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం నిర్వహించారు.“శ్రీ = మోక్షం , రా = జన్మ లేకుండా నశించడం , మ = జీవుడు... కావున శ్రీ రామ అంటే జీవుడు జన్మలు లేని వాడై దేవుని లోకి ఐక్యం కావడమని అర్థం” కృతయుగం నుండి శ్రీ రామ అనే పేరు ఉండేది. మోక్షం ను అర్థించే జ్ఞాన జిజ్ఞాసులు శ్రీరామ అనే పేరు పలికెడివారు., అలాగే పుట్టిన శిశువులకు ఆ పేరు పెట్టేవారు.. త్రైతా యుగం లో శ్రీరాముడి వలన ఆ పేరు, అందులోని గొప్ప భావం ఇంకా ఎక్కువ ప్రాచుర్యం లోకి వచ్చింది.యుగాది పండుగ ఆధ్యాత్మిక రహస్యంఉగాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు.పూర్వం ఉగాది రోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారు.. తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారు. అని తెలిపారు.కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్ రాము, కృష్ణ, సింహాచలం, గోవిందా, తిరుమల, మౌనిక, రమేష్, సాయి పాల్గొన్నారు.

## శ్రీముఖలింగ క్షేత్ర భక్తులకు ఇబ్బంది...



జలుమూరు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: జలుమూరు మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంశ్రీముఖలింగేశ్వర దేవస్థానం కి విచ్చేయు భక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం. ప్రధాన ఆలయ మార్గం మాడవీధుల్లో జొన్న పిక్కలు, ధాన్యం రోడ్ల పైన ఆరవేయడం వల్ల శ్రీముఖలింగేశ్వరుడు దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు పార్కింగ్ సదుపాయం లేక మాడవీధులువైపు నడవడానికి త్రోవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి కావున దీనికి సంబంధించిన అధికారులు ఈ సమస్యపై చర్యలు తీసుకోవాల్సిందిగా భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవం



శ్రీకాకుళం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్ లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి జి వి సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ బి.ఎస్ చక్రవర్తి మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా విద్యా వేత్తయనీ ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అని తెలిపారు. ఎంతో ప్రాముఖ్యం గల భారత రాజ్యాంగం నేడు అన్ని దేశాలకు మార్గదర్శకంగా నిలబెట్టడం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. అతిపెద్ద జనాభా గల భారతదేశం ఇన్ని సంవత్సరాలుగా ఒక మంచి క్రమశిక్షణతో, నిబద్ధత లో మెలిగేలా చేసిన భారత రాజ్యాంగం రూపకర్త అయిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృంధం బిఆర్ అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఆయన రూపొందించిన భారత రాజ్యాంగానికి హర్షాతిరేకాలు తెలియపరిచారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్.



కొత్తూరు ఏప్రిల్ 14(మేజర్ న్యూస్ ) పేద బడుగు వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని ఆయన ఆశయాలు ఆచరించాలని వైసీపీ నేత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వైసీపీ నేతలుఈ అన్నారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్, మరియు మెట్టూరు సెంటర్ లో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజ్యాంగ రూపకర్త వల్ల సమానత్వం వచ్చిందన్నారు. కార్యక్రమం లో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, యంపిపి సవర సావిత్రి, జడ్పిటిసి కామక భాగ్యలక్ష్మి,బూర్లె శ్రీనివాసరావు, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాని,సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాపు సింహాచలం, యస్ సి సెల్ జిల్లా కన్వీనర్ గంధవరపు నాగేంద్ర, సొంట్యాన తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనందపురం హైస్కూల్లో శరవేగంగా క్రీడా కోర్ట్ లు ఏర్పాట్లు

## ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



అనందపురం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం ఎంపిక కావడంతో క్రీడా మైదానం అభివృద్ధి పనులు చేపడుతున్నారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రామకృష్ణ పట్నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ సైన్స్ ఉపాధ్యాయులు బి. ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో మైదానమంలో 100 మీటర్ల రన్నింగ్ ట్రాక్, కబడ్డీ కోర్టు, క్రికెట్ పిచ్ ,వాలీబాల్ కోర్ట్, షటిల్ కోర్ట్ తో పాటు క్రీడా మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్ది వాకింగ్ టాక్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా అన్ని పనులు పూర్తి కావాల్సింది. ప్రస్తుతం కబడ్డీ కోర్టు, వాలీబాల్ కోర్ట్, షటిల్ కోర్ట్, క్రికెట్ పిచ్ తయారు చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల తూర్పు దిక్కున గత వర్షాకాలంలో ప్రహరీ కూలిపోవడం నేటికీ పనులు ప్రారంభం కాలేదని క్రీడా మైదానాన్ని బాగు చేయడానికి ఆటంకంగా ఉన్నదని ఇటీవల జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో త్వరలోనే ప్రహరీ ఏర్పాటు కూడా చేస్తామని చెప్పినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. ప్రహరీ గోడ ఏర్పాటు చేసినట్లయితే క్రీడా మైదానం మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఆర్ కే పట్నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు సోమవారం షటిల్ కోర్టు ఏర్పాటు చేసి పెయింట్ వేయడంతో విద్యార్థులు స్థానికులు ఆనందం వ్యక్తం చేసి ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు

## దప్పుగుడలో కిరాతకంగా గిరిజనుడు హత్య



అరకులోయ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గిరిజనుడు సోమవారం హత్యకు గురయ్యాడు.ఆర్థిక లావాదేవీలలో తేడా వచ్చి తోటి గిరిజనుడు కత్తితో గొంతు కోసి అతి కిరాతకంగా హతమార్చాడు.ఈ ఘటన దప్పుగుడ గ్రామంలో చోటు చేసుకుంది.ఈ దారుణమైన సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలం,గన్నెల పంచాయతీ,దప్పుగుడ గ్రామానికి చెందిన పొల్లి అనే గిరిజనుడు అదే గ్రామానికి చెందిన గడబంటు భీమన్నతో ఆర్థిక లావాదేవీలపై తరచూ గొడవలు పడుతుండేవాడు. ఆర్థిక లావాదేవీల విషయంలోనే కాకుండా భీమన్నతో పొల్లికి వ్యక్తిగతంగా కూడా విభేదాలు ఉన్నాయి.దీంతో ఈ ఇరువురి మధ్య ఉన్న విభేదాలు చినికి చినికి గాలి వానగా మారి హత్యకు దారితీసింది.గడ బంటు.భీమన్న అనే వ్యక్తి అంటే గిట్టని పొల్లి గడబంటు భీమన్నను హతమార్చాలని పథకం వేశాడు.పథకం ప్రకారం సోమవారం ఉదయం గడబంటు భీమన్నతో గొడవపడి ఘర్షణకు దిగి పొల్లి కత్తితో దాడి చేసి స్వగ్రామంలోనే హతమార్చాడు.గడబంటు. భీమన్నను గ్రామస్తుల కళ్ళ ఎదుటే దారుణంగా హత్య చేసిన పొల్లి నేరుగా ఘటన స్థలి నుంచి కత్తితో అరకులోయ నిందితుడు పోలీస్ స్టేషన్లో సరెండర్ అయిన నేపథ్యంలో విషయాన్ని తెలుసుకున్న పాడేరు డి.ఎస్.పి. షేక్ షెహబాబ్ అహ్మద్, అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు దప్పుగుడ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా పాడేరు డి.ఎస్.పి.షేక్ షెహబాబ్ అహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. హత్యకు గురైన గడబంటు. భీమన్న మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించినటుఆయన చెప్పారు.ఈహత్య కేసులు లోతుగా విచారించి నిందితులను అతి త్వరలో అరెస్టు చేస్తామని డిఎస్పి తెలిపారు

## ప్రపంచం గర్వపడే మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్.



పలాస,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్.

ప్రపంచం గర్వపడే మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలాస నియోజకవర్గ జనసేన నాయకులు ఆయనను కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకుని పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పలాస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు,జనసేన పార్టీ జనసైనికులు అంబేద్కర్ ఆశయాలు సాధించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని సీనియర్ నాయకులు కోన కృష్ణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తుంగాన దేవ,కేదార్,గిరీష్,శ్రీకాంత్,పట్టి ఉదయ్ కిరణ్,బుద్ద కిషోర్,ప్రదీప్,దీన పాత్రో శ్రీను తదితర పలాస నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## సిర్సువాడ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

కొత్తూరు ఏప్రిల్ 14(మేజర్ న్యూస్)పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం సిర్సువాడ లో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా అంబేద్కర్ విగ్రహాన్ని మండల పరిషత్ నేత, దేశం నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు గ్రామస్తులు సమక్షంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే గోవిందరావు విగ్రహాన్ని ఆవిష్కరించాల్సి ఉండగా ఆయన రాకపోవడం,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పేదబడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కల్పించిన హక్కుల వల్ల అన్ని రంగాలలో యస్ సి, ఎస్టీ, వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన హక్కులు కలిగాయన్నారు.భారత దేశ చరిత్ర లో చిరస్మరనీయంగా నాయకుడు గా,అంబేద్కర్ చేసిన విశేష కృషికి ఆయన జయంతి వాడ వాడల జరుపు కొంటున్నట్లు తెలిపారు. సిర్సువాడ అంటే తనకు అభిమానమన్నారు. అందువల్ల ఎమ్మెల్యే సూచనలు మేరకు ప్రారంభించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వలు రౌతు పోలీనాయుడు,యంపిటిసి ప్రతినిధి చెంగల అజయ్,మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ ,పడాల వెంకట కృష్ణ ,లోతుగెడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



కే కోటపాడు ఏప్రిల్ 14 : (మేజర్ న్యూస్ ) భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరి గాయి. పలు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఆయా నాయకులు నివాళులు అర్పించారు. కే కోటపాడు మంచినీటి కోనేరు వద్దగల రెల్లి పేటలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి కే కోటపాడు సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, తెలుగుదేశం నాయకులు డోకల నరసింహమూర్తి, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెల్లి యువత కే కోటపాడు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అయ్యన్న కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ మరియు ఏపీ స్కూల్స్ మేనేజింగ్ అసోసియేషన్ ఐటి విభాగం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ ఖాసిం పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రెల్లి సంఘం అధ్యక్షులు వడ్డాది కోటేశ్వరరావు, భూపతి త్రినాధరావు బంగారి ప్రసాదు మాజీ సర్పంచ్ భూపతి కోటేశ్వరరావు భూపతి అప్పలరాజు తార కేసు జనసేన నాయకులు గోపి నాగేశ్వరరావు సూరిశెట్టి ఉమామహేశ్వరరావు గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గేదెల అశోక్ అయ్యన్న స్కూల్ ప్రిన్సిపాల్ సుమతి ఉపాధ్యాయులు సీమసురు రమణ గాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.ఖ

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అరకులోయ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:

అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఇక్కడి అంబేద్కర్ విగ్రహానికి గిరిజన ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన ఉద్యోగ,ఉపాధ్యాయులు, గిరిజన నిరుద్యోగులు, విద్యార్థులు,కార్మికులు, గిరిజన పాత్రికేయులు, వ్యాపారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ముంగిట గల అంబేద్కర్ విగ్రహానికి అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర, మండల జెడ్పిటిసి శెట్టి. రోషిణి,ఎంపీపీ రంజపల్లి. ఉషారాణి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట.శాంతకుమారి, అంబేద్కర్ సేవా సంఘంనాయకులు దురియా. గోవర్ధన్,భూపతి లెనిన్ రాజు, రత్నరాజు,చంద్రశేఖర్, రవికుమార్,పైడిరాజు, ప్రభాకర్,నరేష్ కిరణ్, మోజేష్,చంద్రరావు,కిరణ్ కుమార్,బాబి,గిరిజన ఉద్యోగులు విడివిడిగా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.గిరిజనులు, దళితులతో కలిసి వీరంతా వేరు వేరుగా నివాళులర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ భారతదేశానికి ఉన్నతమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి చేరుకున్న మహనీయుడు అంబేద్కర్ అని,ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయుడన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి. అప్పాలు,కమ్మిడి,అశోక్ దురియా,ఆనంద్ కుమార్, పల్టాసింగి.విజయ్ కుమార్, స్వాభి.రామ్మూర్తి, పాంగి.చిన్నారావు,కిల్లో.రాజా రమేష్ బోస్,గుడివాడ.ప్రకాష్ రావు,ముఖి.సాంబయ్య, పాంగి.పరశురాం, కొర్రగాసి,సమర్ధిశత్రుగున్,కొర్ర. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఆనందపురం ఏప్రిల్14 మేజర్ న్యూస్ కుసులవాడ ఎస్సీ కాలినీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ఆనందపురం మండలం సీఐ చింత వాసునాయుడు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి,శివాజీ, వైయస్ ఆర్ సిపి నాయకులు సినగం దాము, కుసులవాడ పంచాయతీ ఎంపీటీసీ తొామరోతు సత్యం,రవ్వ విజయ్ కుమార్,మోహన్ రావు, డి.శ్రీను, బి. ఆనంద్, ఆర్ మర్దిస్,రవ్వ అప్పారావు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారుమామిడిలోవ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అనందపురం మండలం మామిడి లోవ గ్రామంలో దళిత మహిళ డెంకాడ కృష్ణమ్మ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, వైసిపి నాయకులు బలిరెడ్డి మహేష్ ప్రారంభించినివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక యువనాయకులు కోరుకొండ శివాజీ బలిరెడ్డి రమేషు డోల ఆనందబాబు,బలిరెడ్డి లక్ష్మి,డెంకాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారుఆనందపురం మండలము పాస్టర్స్ ఫెలోషిప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తూ పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ప్రభుదాస్ , సెక్రటరీ ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ శ్యాంబాబు, జాయింట్ ట్రెజరరీ ప్రవీణ్, బొత్స డేవిడ్, నెహెమ్యా, దున్న అబ్రహాము, జయకుమార్ మరియు ఉత్తరాంధ్ర ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగం జోషి పాల్గొన్నారుగొట్టిపల్లి లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గంటా జగదీశ్వరరావు,స్వచ్ఛంద సేవకులు డబ్బిరు విజయ్ కుమార్, జనసైనికులు తాడివాడ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ఆర్లి గ్రామంలో ఘనంగా శ్రీ మరిడి మాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట.

కే కోటపాడు, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం ఆర్లి గ్రామంలో సోమవారం ఉదయం మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఉదయం భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించి హోమాలు చేశారు. ముఖ్యఅతిథిగా వైభవ్ జ్యువెలర్స్ అధినేత రఖల్ పాల్గొని పూజలు నిర్వహించారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోలెం సత్యనారాయణమూర్తి (సందీప్) బండారు అక్కన్న పాత్రులు (దొరబాబు) బోలెం బుల్లి దొర, బోలె%శీ%సత్యనారాయణమూర్తి, బండారు నారాయణమూర్తి, బండార్ కిషోర్, బోలెం నాగభూషణం, భక్తులు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## పేదల బతుకులలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అంబేద్కర్



విశాఖపట్నం, ఏప్రిల్ 14: పేదల బతుకులలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, నేవల్ డాక్ యార్డు( కేటీబీ) అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. సోమవారం విశాఖ నగరంలోని ఆసీలు మెట్ట వద్ద అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేద్కర్ యావత్ జాతికి ఆదర్శంగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, గొప్ప సంఘ సంస్కర్తగా అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాలకు సమానంగా అందేలా రూపొందించారని, ఆయన నవభారత రాజ్యాంగ నిర్మాణానికి, అంటరానితనం నిర్మూలనకు ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర భారతదేశానికి న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు.

## అరకులోయలో మోటారు బైక్ ర్యాలీ



అరకులోయ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అరకులోయ మండల కేంద్రంలో అంబేద్కర్ సేవా సంఘం నిర్వాహకులు సోమవారం మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ శిల్పి, మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ సేవల్ని బాహ్య ప్రపంచానికి చాటి చెప్పేందుకుగాను ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి గిరిజనులు, దళితులు నినాదాలు చేశారు. అంబేద్కర్ సేవా సంఘం నిర్వాహకుల్లో ప్రముఖులైన న్యాయవాది రత్నరాజు, పాత్రికేయుడు దురియా. గోవర్ధన్,ఆదివాసి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చట్టు. మోహన్, ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, ప్రముఖ ఫోటోగ్రాఫర్ భూపతి లెనిన్ రాజు,విలేఖరి పైడిరాజుల ఆధ్వర్యంలో మోటారు బైక్ ర్యాలీ ప్రశాంతంగా జరిగింది.స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన మోటారు బైక్ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన ఉద్యోగులు తమదైన శైలిలో మాట్లాడారు.అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు

# సముద్రంలో గడ్డి మైదానాలతో వాతావరణ సమతుల్యత.

### నలుగురు విద్యార్థులను సత్కరించిన డాక్టర్ షిరీన్ రహమాన్.



విశాఖపట్నం ఏప్రిల్ 14 వాతావరణంలో సమతుల్యత కోసం పయనీరింగ్ బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్స్ లో భాగంగాసముద్ర తీరంలో గడ్డి మైదానాలను ఏర్పాటు చేసి భారతదేశం తరపున ది క్లైమేట్ ట్యాంక్ యాక్సిలెటర్ పోటీలో గెలిచి అమెరికాలో 10రోజులు ఫెలోషిప్ మరియు వెయ్యి డాలర్ల ప్రైజ్ మనీ గెలుచుకున్న బీఎస్సీ మరియు సీఎంబీటీ చివరి సంవత్సరం చదువుతున్న బుల్లయ్య కళాశాల విద్యార్థులుటి. హర్షిత,ఎ. తేజాంబిక్ఎం. అశ్విని,జె. కార్తికేయ నారాయణ్ లను సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సన్మానించింది.ఈ విద్యార్థులు ఒడిశాలోని చిలకా లగూన్ నుండి సముద్ర గడ్డి మొక్కలైన హలోఫిలా ఓవాలిస్ మరియు హలోడ్యూల్ పినిఫోలియాలను సేకరించి చెక్క ఫ్రేమ్‌లను ఉపయోగించి రుషికొండ సముద్రగర్భంలో ఆ గడ్డిని నాటారు. ఈ సందర్భంగా బుల్లయ్య కళాశాలలో సోమవారం ఏర్పాటుచేసిన సభకు ముఖ్య అతిథి హాజరైన నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ సముద్ర వాతావరణం పరిరక్షించేందుకు సముద్రంలో గడ్డి పెంచడం అవసరమన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ చేపట్టడం ముదా వాహమన్నారు. ముఖ్యంగా పాల ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ ఏ విధంగా డిస్పోజల్ చేయాలి అనే దానిపై విద్యార్థులు అధ్యయనం చేయాలని విశాఖపట్నంలో రోజూ 80 లక్షల పాల ప్యాకెట్లు వాడుతున్నారని ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో వాటిని మటుమాయం చేసేందుకు విద్యార్థులు ప్రయత్నాలు చేయాలన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ బుల్లయ్య కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సముద్ర వాతావరణం పరిరక్షించేందుకు చేపట్టిన ప్రాజెక్టు తమకు ఎంతగానో నచ్చడంతో వారిని సత్కరించేందుకు ముందుకు వచ్చామని తెలియజేశారు. కాలుష్యంపై ఇప్పటికే పోరాడుతున్నామని సముద్ర వాతావరణం కూడా కాపాడాలన్నారు. పేదరిక నిర్మూలనకల, సామాజిక రుగ్మతలపై పోరాటం సాగిస్తున్నామని ఈ నేపథ్యంలోనే 1987లో తమ సంస్థ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఆచార్య శివరామకృష్ణారావు మాట్లాడుతూ విశాఖపట్నంలో పోర్ట్ ట్రస్ట్ వల్ల కాలుష్యం వెదజల్లుతున్న మాట వాస్తవమేనని ఈ నేపథ్యంలో పొల్యూషన్ను అరికట్టేందుకు పోర్టుతో సంప్రదింపులు జరువుతున్నామని వివరించారు. బుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్ జి. ఎస్. కె.చక్రవర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రెండు అంశాల్లో పోటీ పడినప్పటికీ సముద్రంలో గడ్డిపెంపకంకు విద్యార్థులకు అవార్డు రావడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలోకళాశాల కార్యదర్శి జి.మధుకుమార్, సోమేశ్వరరెడ్డి, మెంటర్లు మాధవి, శైలజ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. నలుగురు విద్యార్థులను డాక్టర్ షిరీన్ రహమాన్ ఘనంగా సన్మానించారు

## ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి



పరవాడ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్స్ తో పాటు దళిత జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా.స్థానిక బాలికల వస్థితి గృహంలో మరియు పరవాడ ఎస్సీ, బిసి కాలనీ మరియు వాడచీపురుపల్లి ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మరియు పరవాడ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం డి రాజు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు .అలాగే వాడచీపురుపల్లి ఎస్సీ కాలనీలో అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఎం డి రాజు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ రూపకర్త సామాజిక సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఆ మహనీయుని స్మరించుకుని నివాళులర్పించారు. బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ఏప్రిల్ 14,1891న జన్మించారని,1913లో డాక్టర్ అంబేద్కర్ ఉన్నత చదువు కోసం అమెరికా వెళ్లడానికి ఎంపికయ్యారు,ఇది ఆయన విద్యా జీవితంలో ఒక మలుపు,1936 ఆగస్టు 15న,ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు,వీరిలో ఎక్కువమంది శ్రామిక జనాభా,ఆయన తన జీవితాంతం సమానత్వం,సోదర భావం,మానవత్వం కోసం అంకితం చేశారు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన సాయశక్తులా ప్రయత్నించారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఈతలపాక నూకరాజు, దళిత సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు శివలంక నరసింహరావు,ప్రధాన కార్యదర్శి ఇరుగుల లక్ష్మీప్రసాద్, సీనియర్ దళిత నాయకులు యస్ సోమరాజు, దళిత సీనియర్ నాయకులు ఎంపీటీసీ గెడ్డం చంద్రరావు, దళిత సీనియర్ నాయకులు యం. సీతయ్య వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చరణ్ రాజ్, జర్నలిస్టులు ఎస్ చిన్నసోమేశ్ , ఎం కృష్ణ, జె ప్రేమ్ కుమార్, పైల ఈశ్వరరావు, జై మధు, ఈ. మణికంత, పాస్టర్లు వై డేవిడ్ రాజ్, సిహెచ్ జయరాజ్, మరియు పిల్లలు పెద్దలు ఎస్సీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాఅంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

ఆనందపురం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం వైసిపి పార్టీ నాయకులు - యస్సి సెల్ అధ్యక్షులు దుమ్మెద అప్పలసూరి ఆద్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమం లో సమాజ సంస్కర్తగా - భారత రాజ్యాంగ నిర్మాత గా -బడుగు వర్గాల భహుముఖ వికాసానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని నాయకులుయంపిపి మజ్జి వెంకట్రావుజయంతి వేడుకలు లో బాగంగా పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం - జెడ్పిటీసి కోరాడ వెంకట్రావు - మండల యస్సి సెల్ అధ్యక్షులు దుమ్మెద అప్పలసూరి - ఇల్లాపు వెంకట్ జగన్ మరియు మండలం నాయకులు మాట్లాడి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జై భీమ్ నినాదాలు తో హోరెత్తించారుఅనంతరం కేకు కటింగ్ చేసి ఆ మహనీయుని తలుచుకొని అందరకీ మిఠాయిలు పంచి పెట్టారుఅనంతరం ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసిపి పార్టీ శ్రేణులు - పలు దళిత సంఘాలు నాయకులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



టెక్కలి మేజర్ న్యూస్:14మండలం తొలుసూరుపల్లి గ్రామంలో శ్రీరామకృష్ణ మఠం వద్ద అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఉదయం వేదమంత్రాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

## సమానత్వం, స్వేచ్ఛ కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్: హెూం మంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14 : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం అనకాపల్లి పట్టణం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి శాసనభ్యులు కొణతల రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు హెూం మంత్రి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. కార్యక్రమనికి ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సమానత్వం మరియు స్వేచ్ఛ కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దేశం ఏకతాటిపై నడుస్తునడానికి కారణం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే అన్నారు. ఇందులో ముఖ్యంగా విద్య అనే ఆయుధం ఉపయోగ పడిందని ఆమె అన్నారు. విద్య ఒక ముఖ్య సాధనమని ఆమె పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి అందుకోవాలన్నారు. దానితో సాధించిన విజయాలతో సమాజానికి తిరిగి ఇవ్వడం నేర్చుకోవాలన్నారు. ఏప్రిల్ లో ముగ్గురు మహనీయుల జయంతి జరుపుకున్నామని తెలిపారు. సమాజానికి ఒక గొప్ప దిశానిర్దేశం చేసిన మహానుభావులని అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆని ఆయన విగ్రహం లేని ఊరు లేదు-వాడ లేదు అన్నారు. అంబేద్కర్ ఎన్నో అవమానాలు పడ్డారు స్వేఛ్ఛ మరియు సమానత్వం కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసారని. అంబేద్కర్ నిత్య విద్యార్థి ఆని అయన జీవితాంతం చదువు కొనసాగించారాని. నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ గారి ఆశయాలను అనుగూణంగా ముందుకు వెలుతున్నా%శీ% ఆని ఆమె పేర్కొన్నారు. అంబ్కేదర్ కు మనం ఇచ్చే గౌరవం-ఆయన సిద్ధాంతాలను గౌరవించడమేనని అన్నారు. షెడ్యూల్డ్ కులాల వారి కోసం జిల్లా కేంద్రంలో ఎస్సీ భవనం, విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం ఆని వీటికి తగిన ప్రతిపదనలు ప్రభుత్వ నికి పంపించాలని




కాలెక్టర్ ని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమానత్వం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లుగా భావిస్తూ వారికి అత్యుత్తమ సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె తెలిపారు. కార్యక్రమం అనంతరం హెూం మంత్రి వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, శాలువాతో సత్కరించిన గౌతమి బుద్ధుని విగ్రహాన్ని బహుకరించారుజిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ విద్య ద్వారానే అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చునని స్పష్టం చేశారు. దీనికి అంబేద్కర్ మహనీయుని జీవితమే ఉదాహరణ అని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, సాంఘిక న్యాయం, మహిళల హక్కుల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకోసం రూపొందించారని అన్నారు. నేడు బడుగు బలహీన వర్గాలకు విద్య, సమానత్వం, రిజర్వేషన్లు, వివిధ సంక్షేమ పథకాలు, హక్కులు అందుతున్నాయంటే, అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలవేనని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు.అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం దళితులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శనీయులని కొనియాడారు. ఆయన భావాలు, ఆలోచనలు నిత్యం అనుసరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ అందరివాడని, దళితులు లేని గ్రామాల్లో కూడా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి, వారిని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా షెడ్యూల్డ్ కులముల మరియు సాధికారిత అధికారి కె రాజేశ్వరి, రాష్ట్ర హెూసింగ్, గవర కార్పొరేషన్ ఛైర్మెన్లు బత్తుల తాతయ్య బాబు, మళ్ల సురేంద్ర, వివిధ మండలాల సంక్షేమ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిదులు, ఎస్సీ సంఘాల నాయకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు

# పద్మనాభం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పద్మనాభం,ఏప్రిల్14,మేజర్ న్యూస్:

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తమటపు నాగమణి ఆధ్వర్యంలో పాండ్రంగి,పద్మనాభం, రెడ్డిపల్లి గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్,పద్మనాభం మండలం పార్టీ ఇంచార్జ్ రూపకుల రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ సమాజంలో అణగారిన నిమ్నజాతి వర్గీయుల కోసము,మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరము పోరాడిన మానవీయనీయుడు అని ఆయన కొనియాడారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ మౌ అనే కంటోన్మెంట్ పట్టణం లో పేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,భారతదేశ అత్యంత పురస్కార భారత రత్న అంకితం చేసుకున్న మహనీయుడని రవికుమార్ పేర్కొన్నారు. పద్మనాభం మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి ప్రసంగిస్తూ సమాజంలోని ఆర్థిక , సాంఘిక అసమానతలకు, కుల , స్త్రీ బానిసత్వానికి కారణమైన మనుస్మృతిని అంబేద్కర్ బహిరంగంగా అగ్నికి ఆహుతి చేశారని తెలిపారు.అలాగే బాల కార్మికుల నిషేధం , వెట్టి చాకిరి నిర్మూలన కోసము కృషి చేశారని అన్నారు . ఈ కార్యక్రమంలో పద్మనాభ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస రావు,మండల పార్టీఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, పాలూరి కృష్ణారావు, కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి , యువ మోర్చా అధ్యక్షుడు జొన్నాడ గౌరీ అప్పారావు ,దళిత మోర్చా అధ్యక్షులు కడితి ఈశ్వరరావు,పద్మనాభం గోస్తని విద్యాపీట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# సెల్ టవర్లు వేశారు పనితీరును మరిచారు

## పది సంవత్సరాలుగా పనిచేయని సెల్ టవర్ ... వినియోగదారులను మోసం చేస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు........



కొయ్యూరు ఏప్రిల్ 14మేజర్ న్యూస్: మండలంలో బి.ఎస్.ఎన్.ఎల్. టవర్లు నిర్మించి, పనితీరును పట్టించుకోకుండా బిఎస్ఎన్ఎల్ అధికారులు మోసం చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మంప గ్రామంలో పది సంవత్సరాల క్రితం నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ ఇప్పటికీ , తరచూ సాంకేతిక లోపంతో సిగ్నల్ అందుబాటులోకి రావడం లేదనీ యూజర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పలు పర్యాయములు సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో, సంబంధిత అధికారులకు హెచ్చరించాలని స్థానిక ఎస్సై శంకర్రావుకు మంప గ్రామస్తులు సోమవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని మంపా గ్రామంలో 10 సంవత్సరాల క్రితం నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ ఇప్పటికీ సక్రమంగా పనిచేయడం లేదు . సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో సిగ్నల్స్ పడనప్పుడు బ్యాలెన్స్ మిగిలేది. ప్రస్తుతం ఆఫర్ల పేరుతో సిగ్నల్ పడిన, పడకపోయినా డబ్బులు కట్ అవుతున్నాయి. ఇదే అవకాశంగా సంబంధిత అధికారులు బిఎస్ఎన్ఎల్ టవర్ పనితీరును పట్టించుకోవడంలేదని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. సంవత్సరాలు తరబడి పనిచేయని బిఎస్ఎన్ఎల్ టవర్ ను తొలగించాలని మాజీ ఎంపీటీసీ శివరామరాజు, అప్పలకొండ, భాస్కర్ తదితర గ్రామస్తులు కోరుకుంటూ మంప ఎస్సై శంకర్రావుకు వినతిపత్రం అందజేశారు.

# జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు..

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం: ??అణగారిన జీవితాలకు ఆలంబన.. ఆత్మాభిమానపు స్వాలంబన.. భారత జాతి స్వేచ్ఛా పతాక సమత కోసం గళమెత్తిన చైతన్య గీతిక.. జాతి జనుల భవిత కోసం దారి చూపిన జయ కేతనం.. భారత రాజ్యాంగ రచనా చేతనం.. మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం ఉదయం విశాఖపట్నంలో ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలుమాలు వేసి ఘన నివాళులు అర్పించారుజాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు మనకు కావాల్సింది జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకునే వారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారుఈ కార్యక్రమంలో వేగి రాధాకృష్ణ, బి.దన్వి, వానపల్లి గాయత్రీ ఫణి కుమారి, వై.జగదీష్, డాక్టర్ కే సురేష్ బాబు, సన్ మూర్తి, ఆర్.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# భారతరాజ్యాంగం రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేర్...

## ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సరుమూర్తి సూరిబాబు



అల్లూరి జిల్లా కొయ్యూరు ఏప్రిల్ 14మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సరుమూర్తి సూరిబాబు కొనియాడారు. 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సర్మూర్తి సూరిబాబు, నర్సి పాపారావు,దుమంతి రామకృష్ణ, ప్రసాద్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం సూరిబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అని అన్నారు. బ్రిటిష్ వారి పరిపాలన లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, ఉన్నత చదువులు చదివి , రాజ్యాంగాన్ని రచించిన ఏకైక వ్యక్తి బిఆర్ అంబేద్కర్అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు , గ్రామస్తులు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిది చెక్కులు అందజేసిన
# అనకాపల్లి ఎంపీ సి.ఎం రమేష్.

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:

అనకాపల్లి ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు 9,20,362 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎంపీ సీఎం రమేష్ ఆదివారం అందజేశారు. చెక్కులను అందజేసిన అనంతరం సీఎం రమేష్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి అపన్న హస్తం లాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుంది అన్నారు. ప్రజలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ఎన్నడూ లేనంతగా సహాయాన్ని అందజేస్తున్నామన్నారు.

## నూకాంబికను దర్శించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్.



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో అయిషా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్, ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్లసురేంద్ర, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులు పండుగగా అయ్యప్ప స్వామి కి పూజలు.



సంతబొమ్మాళి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : హరిహర సుతుడు కలియుగ దైవం ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలం, నౌపడ అయ్యప్ప సన్నిధానం లో గురుస్వామి నక్క భీమారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల కోలాటం అందరినీ ఆకట్టుకుంది. నౌపాడ లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మందిరం నిర్మాణానికి విలువైన భూమీ ఇచ్చిన అనపాన దానయ్య కుమారులను కోట రాము రెడ్డి, గోవింద్ ,శ్రీను స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్దలు అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహొూత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పడిపూజ, కర్పూర హారతి, సంగీత స్వరార్చన, అన్నదాన కార్యక్రమం, దీపారాధన, భక్త సమ్మేళనం, తిరు వీధి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నదానం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించి తరించారు

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం.

## - యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..

నరసన్నపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాదీపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కలిసి కృషి చేద్దామని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా నరసన్నపేట పట్టణం కాలేజీ రోడ్డు వద్దగల అంబేద్కర్ విగ్రహానికి , అలాగే పోలాకి మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గూర్చి ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, జడ్పిటిసి చింతు రామారావు, పొందర కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజాపూఅప్పన్న , జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు లకలాపు రవికుమార్, జలుమూరు మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం , నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, నరసన్నపేట మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , నరసన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సతివాడ రామినాయుడు,



పోలాకి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు , కోటిపల్లి శ్రీనివాసరావు మండల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు బగ్గ రమణయ్య తామరపల్లి సర్పంచ్ మచ్చ గణేష్, ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు, వైశ్య రాజు కేశవరాజు, వార్డ్ మెంబర్లు ముద్దాడ అప్పలనాయుడు, బంకుపల్లి లోకనాథన్ శర్మ , అల్లు రాజు, పోలాకి ఎంపిటిసి తూలుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మనం రోల్ మోడల్ గా ఉంటూ
# విద్యార్థులను క్రమశిక్షణ గా ఉంచాలి



భీమునిపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: మనం రోల్ మోడల్ గా ఉంటూ విద్యార్థులను క్రమశిక్షణ తో ఉంచాలనీ జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని సోమవారం భీమిలి సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతి గృహం నకు వచ్చారు. ముందుగా ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా స్థాయి లోనే కాకుండా హాస్టల్ లో ఉన్న విద్యార్థులతో పండుగ వాతావరణం జరిపేవిధంగా చేయాలనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఇక్కడకు వచ్చాననీ చెప్పారు. నేను ఇక్కడకు రావడం హాస్టల్ లోపలకు రాగానే మీరు పెంచిన కూరగాయలు మొక్కలును చూడగానే అందంగా కన్పించిందనీ దాంతోనే మీరు ఎంత క్రమశిక్షణతో ఉంటున్నారనే విషయం అర్ధమయిందనీ చెప్పారు. మీతో గడపడం సంతోషంగా ఉందనీ తెలిపారు. ఈ హాస్టల్ లో మీరు ఎంత క్రమశిక్షణ గా ఉన్నారనీ తెలుసుకోవడానికి మీరు పెంచిన మొక్కలు చెపుతున్నాయనీ అన్నారు. దీనికి కారణం మీ వార్డెన్ అనీ ఆయన మీ పట్ల ఎంత శ్రద్ధగా ఉన్నారో అర్ధమవుతుందనీ , మనం డాక్టర్ అంబేద్కర్ వలే రోల్ మోడల్ గా ఉండి పిల్లల పట్ల అభిమానంగా ఉండి ఏదైనా చేసుకోవాలనీ అన్నారు. అనంతరం విద్యార్థులుతో సహపంక్తి భోజనం చేసారు. విద్యార్థులుతో అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. మీరందరూ ఒక గోల్ పెట్టుకుని చదివి మీ తల్లితండ్రులుకు మంచిపేరు తెచ్చి పెట్టాలనీ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో గీత్ మాధుర్, ఎమ్మార్వో రామారావు, ఎంఈఓ 2 జయప్రద, డి.డి వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు, డిటి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ ఎం.ఎస్.ఎస్. ఆనందకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మాడ ఎస్సీ కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కోటబొమ్మాలి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: పేదల ఆశాజ్యోతి, నిమ్న జాతుల జనోద్ధరకుడు, రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిమ్మాడ ఎస్సీ కాలనీలో పలువురు దళితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జోహార్ అం బేద్కర్, జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి పెద్దలు, చిన్నపిల్లలతో పాటు అందరూ మిఠాయిలు పంచుకున్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: మండల కేంద్రం కోటబొమ్మాళిలోని స్టేట్ బ్యాంకు వెనుక, ప్రకాష్‌నగర్ కాలనీ సమీపంలో చెట్టుకు పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన కోరాడ వాసుదేవరావు (58) ఉరివేసుకొని సోమవారం మద్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు కోరాడ వాసుదేవరావు ప్రకాశనగర్‌కాలనీలో నివాసం ఉంటూ చిన్నచిన్న వంట పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడుకు కూమారుడు పవన్ ఉన్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు కుమారుడుకు సమాచారం అందజేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నమని ఎస్ఐ తెలిపారు.

## ముగిసిన రామాయణ హరికథ గానం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో శ్రీ కోదండ రామ ఆలయం వద్ద తొమ్మిది రోజులపాటు శ్రీరామనవమి ఉత్సవాలను గ్రామస్తులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రతిరోజు సంపూర్ణ రామాయణం కథాగానాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతికి చెందిన హరికథ కళా ప్రపూర్ణ కుమారి షణ్ముఖి భాగవతారిని హరికథ గానం నిర్వహించారు. దూసి రమేష్ మాస్టారు వయోలిన్ సహకారం అందించగా, తిరుపతికి చెందిన టి సుబ్రమణ్యం తబలా సహకారం అందించారు. ఈ హరికథ గానం ఈనెల 6 శ్రీరామనవమి నుండి ప్రారంభమై 14వ తేదీ సోమవారంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.

## 134 వ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 14:

భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజస్వరరావు, డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి డా.బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయులని శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవులలో నాలాంటి సామాన్యులు ఉన్నారంటే అందుకు అంబేద్కర్ అని అన్నారు. అదే విధంగా ప్రతీ ఒక్కరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, ప్రియశీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ప్రథమచికిత్స కిట్లు - తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలి



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 14:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై పనిచేస్తున్న కూలీలకు ప్రథమచికిత్స కిట్లను సోమవారం గార మండలం, వాడాడ గ్రామంలో సర్పంచ్ సుంకాన. సురేష్ అందజేశారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పథకం పై యాబైజీ ఖాన్ చెరువువద్ద పనిచేస్తున్న కూలీలకు వాటర్ బోటిల్ అందించామని, వేసవిలో తగినన్నినీళు శరీరానికి అవసరమన్నారు. అలాగే వీరి పనులలో భాగముగా అత్యవసరంగా ఏదైనా ప్రమాదానికి గురైతే తక్షణ ప్రథమచికిత్స నిమిత్తం ప్రథమచికిత్స కిట్లను అందజేశారు, వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. వీలైనంత వరకు ద్రవ పదార్ధాలను తీసుకోవాలని పలు సూచనలను అందించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ కూలీకి వంద రోజులు పని కల్పించి, కనీసవేతనాలను అందిస్తున్నామని, వేతనదారులు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ సింధు, శారద, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది, గ్రామస్థులు , జగదీశ్, పద్మరాజు పాల్గొన్నారు.

# టీటీడీ పై వైసీపీ నేతల అసత్య ఆరోపణలు మానుకోవాలి.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 14 గతంలో భ్రష్టు పట్టించిన టీటీడీని ప్రక్షాళన చేసి పవిత్రతను కాపాడుతుంది కూటమి ప్రభుత్వం మాత్రవేవైసీపీ నాయకులు టీటీడీ పై రాజకీయాలు చేయడం సిగ్గుచేటుఅన్య మతస్తులను చైర్మన్లుగా,ఉద్యోగులుగా నియమించిన ఘనత ఒక్క వైసీపీకే దక్కుతుంది.ఎమ్మెల్యే ఎంజీఆర్.టీవీ ఫ్రైమ్ 5 న్యూస్ - పాతపట్నం : కలియుగ ప్రత్యక్ష దైవంగా కీర్తిగాంచిన పవిత్రమైన టీటీడీ పై వైసీపీ నాయకులు చేస్తున్న ఆసత్య ఆరోపణలు మానుకోవాలని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. తిరుమల గోశాల నిర్వహణ పై వైసీపీ నాయకుడు భూమాన కరుణాకర్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణ పై పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గత వైసీపీ పాలనలో టీటీడీ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తే ఆనతి కాలంలోనే టీటీడీ పవిత్రతను, భక్తుల మనోభావాలను కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అలాగే టిటిడి చైర్మన్లుగా,కీలక ఉద్యోగస్తులుగా అన్య మతస్తులను నియమించింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.వైసీపీ నాయకులు తక్షణమే క్షమాపణలు చెప్పి టీటీడీపై భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని %అశీ% హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 134 వ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 14: పాతపట్నం,హిరమండలం మండలాలలో అంబేద్కర్ ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే.భారత రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి డా.బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయులని పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యుల మామిడి గోవిందరావు అన్నారు. నేడు అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పాతపట్నం కోర్ట్ కూడలి,హిరమండలం మండలం ధనుపురం,తంప గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అలాగే అంబేద్కర్ జయంతి ప్రతీ గ్రామంలోనూ,ప్రతీ వీధుల్లోనూ పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. ఈరోజు రాజ్యాంగ బద్ధమైన పదవులలో నాలాంటి సామాన్యులు ఉన్నారంటే అందుకు అంబేద్కర్ కారణమని కొనియాడారు. అదే విధంగా ప్రతీ ఒక్కరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలలో పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గేదెల చైతన్య,తూలుగు తిరుపతిరావు,పైల బాబ్జి,పొగిరి బుచ్చిబాబు,యాళ్ల నాగేశ్వరరావు,దారపు డిల్లేశ్వరరావు,సిర్ల వేణుకుమారి,మామిడి గణపతి రావు,సైలాడ సతీష్,సిర్ల జోగారావు,అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు...



సీతానగరం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్....

మండలంలో రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయం తగిలాయి. స్థానిక ఎస్సై ఎం రాజేష్ వివరాలు ప్రకారం అంటిపేట గ్రామానికి చెందిన గడి లక్ష్మి రోడ్డు దాటుతుండగా అప్పయ్యపేట గ్రామం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఆమెకి గాయాలు తగిలాయి. స్థానికుల సహకారంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## 89వ వార్డు లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



గోపాలపట్నం,,89 వ వార్డు మచంద్రనగర్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ కార్యదర్శి కే ఎస్ చలం మాట్లాడుతూ,స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని తెలిపారు.1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.డా.బి ఆర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు కొల్లాబత్తుల రత్నకుమారి, కోశాధికారి పడాల ప్రభాకర్ రావు, వెలగాడ వసంత కుమార్, గండేటి రామకృష్ణ, ఆకుల రఘు, వెలగాడ గౌరీ, ఆకుల రాజేష్, ఎజ్జల విజయ, పి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి - మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి.

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 14:భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్) జయంతి సందర్భంగా పాతపట్నం మండలం కోర్టు జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రెడ్డి శాంతి నాయకులతో కలసి పూల మాలలు వేసి ఘన నివాళు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని . స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:- వడ్డాది లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వడ్డాది ఎస్సీ కాలనీ, రెల్లి వీధి, అరుంధతి కాలనీలలో అంబేద్కర్ విగ్రహాలకి టిడిపి జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, స్థానిక జడ్పీటిసి దొండా రాంబాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్, వివిధ రాజకీయ పార్టీ నేతలు, గ్రామ పెద్దలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో కేపీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, చింతపాకలో సర్పంచ్ గొలజాన శ్రీను, ఆర్ భీమవరంలో సర్పంచ్ అమ్మ నాయుడు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వడ్డాది పంచాయతీ సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తాం



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:- వడ్డాది గ్రామ సభలో తీర్మానించిన సమస్యలను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టికి తీసుకువెళ్లి వచ్చే గాంధీ జయంతి గ్రామ సభ నాటికి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. సోమవారం వడ్డాదిలో సర్పంచ్ కోరుకొండ కామ లక్ష్మీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జల జీవన్ మిషన్ పనులు చేపట్టి త్రాగునీటిని అందించాలని, అంగన్వాడి భవనాలు, డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. 1,2 సచివాలయాలలో సిబ్బంది కొరత ఉందని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. 1లో నలుగురు, 2లో ముగ్గురు సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉన్నారని, కొంతమంది డిప్యుటేషన్ పై వెళ్ళిపోయారన్నారు. తమపై పని ఒత్తిడి చాలా ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా వెల్ఫేర్ అసిస్టెంట్ లేకపోవడం వలన ప్రజలకు సేవలు అందించడంలో ఇబ్బంది ఎదురవుతుందన్నారు. దీనిపై టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్ స్పందిస్తూ సిబ్బంది కొరతని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. డిసిసి ఉపాధ్యక్షుడు సయ్యపు రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణ మూర్తి, ఎంపిటిసి ఇంటి అప్పారావు, ఈవో లవ రాజు, గ్రామ పెద్దలు దొండా నరేష్, కోరుకొండ సూరి అప్పారావు, దాడి గోవింద, పెదగోవింద, దొండా సాయి, ఎస్. చిన్న వెంకయ్య దొర, దొండా నానాజీ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:- రాజాం గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ గొలగాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహనీయుడు జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం అందరూ ఘనంగా నిర్వచించుకోవాలని అన్నారు. ఈ వేడుకలు దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సీతా నాగ రాజు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షులు కోన హేమ్ కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీను, ఉపాధ్యక్షులు నడిపల్లి సత్యారావు, బిజెపి కార్యకర్తలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు అధికారుల డుమ్మా ...

**- పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచండి..**

**- డంపింగ్ యార్డ్ పొగతో క్యాన్సర్, ఊపిరితిత్తుల సమస్యలు.**

**- మార్కెట్ దుకాణాలను అభివృద్ధి చేయండి.**

**- నరసన్న చెరువు ఆక్రమణలు పరిశీలించండి.**

**- ప్రజా పంపిణీ వ్యవస్థలో పలు లోపాలు..**



నరసన్నపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ గాంధీ కళా మండపం ఆవరణలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఘన నివాళులర్పించారు. ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ఆశయాలకు సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. గ్రామసభకు అధికారులు హాజరు కాకపోవడం పై నాయకులు ప్రజలు అభ్యంతరం తెలియజేశారు. ప్రజా సమస్యలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, గ్రామ సభకు హాజరు కాని అధికారులపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ జరుగుతున్న రేషన్ సరఫరాలో, లబ్ధిదారులకు నష్టం చేకూరుతుందని, రేషన్ వాహనం వచ్చేటప్పుడు లేని వినియోగదారులకు రేషన్ పంపిణీ నిర్వహించడం లేదని, రేషన్ బియ్యము ఇతర వస్తువులు ఈ నెలకు అయిపోయాయి అని సమాధానం వస్తుందని, ఇతర ప్రాంతాల నుండి మైగ్రేట్ అయిన రేషన్ కార్డు వివరాలు ఆన్లైన్లో చూపించడం లేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. జగన్నాథపురం పాఠశాలలో పలుమార్లు దొంగతనాలు జరుగుతున్నాయని, సంబంధిత శాఖ అధికారులు చర్య చేపట్టాలని ఉపాధ్యాయుల విజ్ఞప్తి చేశారు . తూతూ మంత్రముగా గ్రామసభ నిర్వహణపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కరించడంలో గ్రామ సభ విఫలమవుతుంది. డంపింగ్ యార్డ్ పొగతో క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, కళ్ళ సమస్యలతో బాధపడుతున్నాం కనీస స్పందన చూపండి. సమస్య పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని, 50 శాతం చెత్త రోడ్లపైనే ఉంటుంది. మెరుగైన పారిశుధ్యానికి గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని పీస కృష్ణ (మాజీ ఎంపిటిసి) గ్రామ సభకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సభకు అధికారుల హాజరు కాకపోవడం వారి నిర్లక్ష్యమే, సమాధానాలు చెప్పని గ్రామసభ నిర్వహణతో ఏం లాభం. ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే వారి పిల్లలను చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే తల్లికి వందనం ఇవ్వాలని, బజార్ అభివృద్ధిలో గ్రామపంచాయతీ అధికారులు భాగస్వాములు కావాలని టిడిపి వాణిజ్య విభాగపు కార్యదర్శి జామి వెంకట్రావు అన్నారు. పుచ్చల విశ్వేశ్వరరావు సర్పంచిగా ఉన్న సమయంలో నిర్మించిన బజార్ దుకాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి పునర్నిర్మాణం ద్వారా బజారుకు పూర్వ దశ తీసుకురావాలని, బజార్ ప్రాంతంలో వ్యాపారం జరగడం లేదని, పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు వసతి మార్కెట్ నిర్వహణ పారిశుధ్యలోపం మొదలగు వాటి వల్ల బజార్ ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహణ సరిగ్గా సాగడం లేదని, ఇరుకైన రోడ్ల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, రోడ్ల విస్తరణ చేసి బజారుకు పూర్వ వైభవం తీసుకొచ్చి వ్యాపారాలు జరిగేటట్టు కార్యాచరణ రూపొందించాలని ఎంపీటీసీ సభ్యులు వైశ్యరాజు కేశవరాజు ఎంపీటీసీ సభ్యులు గ్రామ సభకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అత్యధిక సెక్యూరిటీ, ఉచిత విద్య అందిస్తూ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాం. బాలికల పాఠశాలలోనే బాలికలను అడ్మిట్ చేయండి. ప్రభుత్వ ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. మారుతి నగర్ 1వ వీధి అంగన్వాడి బిల్డింగ్ నిర్మించాలని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, అంగన్వాడీ కార్యకర్త సూపర్వైజర్ విజ్ఞప్తి చేశారు. మారుతి నగర్ 1వ వీధిలో ప్రభుత్వ స్థలంలో అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసన్న చెరువు ఆక్రమణ గురవుతుంది దృష్టి సారించండని వారణాసి బుజ్జి గ్రామ సభ ద్వారా ఈవోకు విజ్ఞప్తి. తన దృష్టికి ఆక్రమణలు రాలేదు. పరిశీలించి చర్యలు చేపడతాం ఈవో ద్రాక్షాయిని అన్నారు. మేజర్ పంచాయతీ సమావేశాలకి అధికారులు హాజరు కాకపోవడం అత్యంత బాధాకరం. శాసనసభ్యుల సహకారంతో ఒక కోటి 75 లక్షల రూపాయలతో మేజర్ పంచాయితీ వీధులలో పలు అభివృద్ధి పథకాలకు ఖర్చు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ నిధులు ఎనిమిది లక్షల వరకు ఖర్చు చేశామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని, గ్రామపంచాయతీ బజారు సమస్యపై స్పందించిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు బజారు అభివృద్ధిపై హామీ ఇచ్చారని, గ్రామ సభ నిర్వహించడం తప్పనిసరి, కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సహకారంతో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ఉప సర్పంచ్ కృష్ణ బాబు అన్నారు. వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు రేషన్ డీలర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు గ్రామపంచాయతీ ఈవో పి ద్రాక్షాయిని పాల్గొన్నారు

## పదోన్నతులు కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి



మెలియాపుట్టి. ఏప్రిల్ 14. మేజర్ న్యూస్...సంక్షేమ విద్యా సహాయకులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు పాతపట్నం నియోజకవర్గం వెల్ఫేర్ అసిస్టెంట్లు పాతపట్నంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పాతపట్నం నియోజకవర్గంలో మెలియాపుట్టి, పాతపట్నం ,హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాల సంక్షేమ మరియు విద్యా సహాయకులు కలిసి ప్రస్తుతం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న మిగిలిన ఉద్యోగులకు వారి మాతృ శాఖలో కల్పించిన ప్రమోషన్లు మాదిరి తమకు ప్రమోషన్ చానల్ కనిపించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఎంజీఆర్ స్పందించి, సంబంధిత సోషల్ వెల్ఫేర్ శాఖ మంత్రి దృష్టికి మరియు ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యకి పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చా రు.

## పెద్దూరులో డాక్టర్ కంచర్లకు ఘన స్వాగతం

**స్వాగతం పలికిన ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు...**

**పుష్పగుచ్ఛాలు అందజేసిన ఎల్లంనాయుడు, తదితరులు**



గరుగుబిల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: ఉపకార చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియే షన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు స్వగ్రామం పెద్దూరు గ్రామం లో జరిగిన పలు కార్యక్రమాలకు [illegible] సందర్భముగా గ్రామ పంచా యతీ ఉపసర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నూత నంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమముకు డాక్టర్ కంచర్ల అచ్యుత రావు మరియు, వర్ధమాన సినీ హీరో కంచర్ల ఉపేంద్రలు వచ్చిన నేపథ్యం లో ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తోపాటు, మర్రాపు శ్రీనివాసరావు, మర్రాపు కృష్ణ, తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలి కారు. ఈసందర్భంగా డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ప్రస్తు తం తాను ప్రస్తుతం విశాఖపట్టణం లో స్థిరపడినప్పటికి స్వగ్రామం పెద్దూరు గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు.

# ఆలయాలు గోడలు పై ఏసు ప్రభు స్లోగన్స్ రాసిన ముగ్గురు నిందితులు అరెస్టు.

**- మత పరమైన అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు.**

**- ప్రార్ధన మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.**

**: జిల్లా ఎస్పి కె.వి.మహేశ్వర రెడ్డి .**

జలుమూరు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ : జలుమూరు మండలం,యలమంచిలి గ్రామంలో శ్రీ యండల కామేశ్వరి స్వామి గుడి లోపల ఉన్న కాంపౌండ్ గోడపై " ఏసుని నమ్మని వాడు పాపి,యేసు నీ రాకకై ఎదురు చుస్తుడు,ఏహోవ మాత్రేమే దేవుడు,యేహవ మన రక్షకుడు" మరియ అదే గ్రామంలో అసిరితల్లి గుడి వద్ద "ఎసు శిలువ గుర్తు", కామినాయడు పేట అంజేనేయ స్వామీ గుడి గోడ పై యేసు మన రక్షకడు, కొండపోలవలస అంజేనేయ స్వామీు గుడి గోడ పై "ఎసు శిలువ గుర్తు "అని రాసిన వారిపై వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు జరిపి,నేరమునకు పాల్పడిన వారిని గుర్తించి, జలుమూరు పోలీస్ వారు అరెస్ట్ చేసిన విషయమై సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి పత్రిక సమావేశా న్ని వివరాలను వెల్లడించారు.

నేరం జరిగిన తేది: 29.3.2025 రాత్రి 7 గంటల సమయం నుంచి 30.3.2025 తేది 03.30గంటలు సమయం మధ్యకాలం, జలుమూరు మండలం, యలమంచిలి,పరిసర గ్రామాలలోఅరెస్టు కాబడిన ముద్దాయి 1 పాగోటి ఈశ్వరరావు. 2 మామిడి అజయ్.3 చందక దేముడు నాయుడు.పిర్యాదు వివరములు : జలుమూరు మండలంలోని ఎలమంచిలి గ్రామంలో శ్రీ యండల కామేశ్వరి స్వామి గుడి లోపల ఉన్న కాంపౌండ్ గోడపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు " ఏసుని నమ్మని వాడు పాపి ,యేసు నీ రాకకై ఎదురు చుస్తుడు ,ఏహోవ మాత్రేమే దేవుడు ,యేహవ మన రక్షకుడు మరియ అదే గ్రామంలో అసిరితల్లి గుడి వద్ద ఎసు శిలువ గుర్తు, కామినాయడు పేట అంజేనేయ స్వామీ గుడి గోడ పై యేసు మన రక్షకడు, కొండపోలవలస అంజేనేయ స్వామీ గుడి గోడ పై ఎసు శిలువ గుర్తు" నల్లని రంగుల తో తెలుగులో వ్రాసి అనంతరం, అక్కడ నుండి వెళ్లిపోయినట్లు ఇచ్చిన రిపోర్టుపై జలుమూరు పోలీస్ ఠాణా కేసు నమోదు చేసినారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈ దినం అనగా తేది 14.4.2025



న అరెస్ట్ చేయడం జరిగిందికేసు పూర్వపరాలు:యలమంచిలి పాస్టర్ అయిన చొక్కపు శంకరరావు గత 2 సంవత్సరాలు నుండి బుడితి చర్చ్ కి రాకుండా యలమంచిలి గ్రామంలో చర్చ్ ని ఏర్పాటు చేసుకొని ప్రార్ధనలు చెయ్యడం వలన అదే విధంగా ఈ మధ్య కాలంలో యలమంచిలి గ్రామంలో చర్చ్ నిర్మాణం కోసం ఎ. 0.30 సెంట్లు భూమి పి.ఎ. స్వామి తీసుకోవడం జరిగినది.యలమంచిలిలో చర్చ్ నిర్మాణం జరిగి దానికి చొక్కపు శంకరరావును పాస్టర్ గా నియమిస్తే బుడితి చర్చ్ కి రావలసివారు తగ్గి, బుడితి చర్చ్ పాస్టర్ గారైన జాన్ పీటర్ కు రావలసిన కానుకలు తగ్గుతాయని భావించి చొక్కపు శంకరరావు పాస్టర్ ని యలమంచిలి నుండి ప్రజలు వెళ్లగొట్టేలా చర్చ్ నిర్మాణం పూర్తిగా జరుగకుండా చేయాలనే ఉద్దేశ్యంతో బుడితి చర్చ్ పాస్టర్ అయిన జాన్ పీటర్ తనకు తెలిసిన పాగోటి ఈశ్వరరావుకు చెప్పగా, పాగోటి ఈశ్వరరావు తన చిన్ననాటి స్నేహితుడు అయిన మామిడి అజేయ్ గురుంచి చెప్పగా అతన్ను రప్పించి బుడితి చర్చ్ పాస్టర్ అయిన జాన్ పీటర్ ప్లాన్ ప్రకారం యలమంచిలి చుట్టుప్రక్కల ఉన్న హిందూ దేవాలయాలుపై యేసుప్రభువు యొక్క వాక్యాలు వ్రాసినట్లు అయితే ఇదంతా చొక్కపు శంకరరావు చేశాడని యలమంచిలి గ్రామ ప్రజలు అతన్ని గ్రామం నుండి పంపేస్తారు మరియు చర్చ్ నిర్మాణం ఆగిపోతుంది అనే ఉద్దేశ్యంతో చేశారు".ప్రతిభకు ప్రశంస. పై కేసు నందు ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించడంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) పి . శ్రీనివాసరావు,పర్యవేక్షణలో నరసన్నపేట ఇన్‌స్పెక్టర్ జె శ్రీనివాస రావు, కొత్తూరు ఇన్‌స్పెక్టర్ సి హెచ్. ప్రసాద్, టెక్కలి ఇన్‌స్పెక్టర్ ఎ. విజయకుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి అధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన,సబ్ ఇన్సపెక్టర్స్, జలుమూరు పోలీస్ స్టేషన్, నరసన్నపేట పోలీస్ స్టేషన్, మరియు సిబ్బంది లను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు



## శ్రీ కోటదుర్గ అమ్మకి వెండిగో ముఖ కమండలం

పాలకొండ , మేజర్ న్యూస్

పాలకొండ ఇలావేల్పు శ్రీ కోటదుర్గ అమ్మవారికి శ్రీకాకుళం వాస్తవ్యులు సి హెచ్ విద్యాసాగర్, లలిత దేవి దంపతులు వారి కుమారుడు లక్ష్మీ రాజ్ కుమార్ వెండి గో ముఖ కమండలం సుమారు 401 గ్రాముల 800 మిల్లిగ్రాముల వస్తువు ను ఆలయ ఆర్చకులు లక్ష్మి ప్రసాద్ శర్మ కు సమర్పించారు. ఈయన తో పాటు వేమకోటి శ్రీనివాస్ వున్నారు.

## అంబేద్కర్ విగ్రహమును ఆవిష్కరించిన డాక్టర్ కంచర్ల



గరుగుబిల్లి,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఉపకార చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము ను సోమవారం డాక్టర్ కంచర్ల అచ్యుతరావుతోపాటు, వర్ధమాన సినీ హీరో కంచర్ల ఉపేంద్రబాబు,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ ప్రపంచ మేధా వుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.అంబేద్కర్ న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, రాజ కీయవేత్తగా దేశానికి చేసిన ఎనలేని సేవలు వెలకట్టలేనివని తెలిపారు. వర్ధమాన సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చా రని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడి నుండి
# తప్పించుకొన్న యువకుడు

**సంఘటనా స్థలానికి చేరుకొన్న పోలీస్, అటవీశాఖ అధికారులు**

**సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన అధికార్లు.**



కొత్తూరు ఏప్రిల్ 14(మేజర్ న్యూస్) భామిని మండలం సింగిడి గ్రామానికి చెందిన దమన్ జోడి దామోదర పండిత సింటు అనే యువకుడు ఏనుగుల దాడి నుండి సురక్షితంగా బయట పడ్డాడు. సోమవారం సాయంత్రం సుమారు ఏడుగంటల ప్రాంతం లో ప్రమాద సంఘటన చోటు చేసుకొంది. సమాచారం తెలిసిన వెంటనే బత్తిలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అనికుమార్, అటవీ శాఖ అధికార్లు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. బిల్లుమాడ –సింగిడి గ్రామాల మధ్య నడక దారిలో తిష్ట వేసినఏనుగులకు అరటి గెల వేసేందుకు దగ్గరకు వెళ్ళేడు. అయితే తమపై దాడి చేయడానికి దామోదర పండిత సింటు వస్తున్నాడని ఆగ్రహం తో అతని పై దాడి చేసాయి. ఈ సమయంలో దామోదర సింటు ప్రాణ భయం పరుగెత్త గా ప్రమాద వశాత్తు పొలాల్లో పడిపోవడం అతని చుట్టూ ఏనుగులు చుట్టూ ముట్టాయి. సింటుని కాళ్ల తో కుమ్మివేసాయి. సింటూ తెలివితేటలతో పడిపోయిన ప్రదేశం లో చనిపోయినట్లు లేవకుండా ఉండిపోయాడు. ఆదే సమయంలో పోలీస్ , అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకొన్నారు.చనిపోయాడని అందరూ భావించారు, అక్కడ నుండి ఏనుగులను అధికార్లు పంపించి వేసిన వెంటనే యువకుని దగ్గరకు వెళ్లి చూడగా ప్రాణం తో ఉన్నాడని తెలుసుకొన్నారు, బాధితుడు సింటుని వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు

## సమసమాజ దిక్సూచి అంబేద్కర్..



పోలాకి ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: పోలాకి మండలం తలసముద్రం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంఘ సభ్యులు గ్రామ పెద్దలు, అంబేద్కర్ సేవలను స్తుతించారు. రాజ్యాంగ నిర్మాత భారత దేశ అభివృద్ధికి ఆమోదయోగ్యమైన కార్యాచరణతో రాజ్యాంగ రూపకల్పన చేసి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశముగా ప్రపంచ దేశాల సరసన నిలిచే ప్రణాళికను సిద్ధం చేసి అందించారని, సమ సమాజ స్థాపనకు, అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దిక్సూచి అయ్యారని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ప్రగడ ఆనందరావు, బారికి జయవర్ధన్ , బారికి సీతారాం తలసముద్రం అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు విశేష స్పందన .



పాతపట్నం మేజర్ న్యూస్:ఏప్రిల్ 14:ప్రహ రాజపా లెంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో, 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షలకు 147 మందికి 115 మంది పాల్గొన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ కు 179 మంది కి గాను 166 మంది విద్యార్థులు పాల్గొనట్లుగా ప్రిన్సిపల్ వి .అర్చన తెలిపారు . ఈ ప్రవేశ పరీక్ష ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షణ నిమిత్తం శ్రీకాకుళం గురుకుల సమన్వయ అధికారి ఎన్ . బాలాజీ, కే.రామమూర్తి పరిశీలించారు. ఏర్పాట్లు అన్ని బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలి




కోటబొమాళి, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: రాజ్యాంగ రచయిత, నిమ్నజాతుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్. హేమసుందరరాజు, కాళ్ళ గణపతి, తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవాసమితి సభ్యులు బి. జడ్డెన్న, డి .సింహాచలం, ఎస్. సంజీవరావు, కె. మల్లేసు, కాళ్ళ సంజీవరావు, సిమ్మయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీడీపీ నాయకులు కింజరాపు హరిప్రసాద్, తర్ర రామక్రిష్ణ , బాడాన రమణమ్మ, సురేష్, బోర అప్పారావులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాలులర్పించారు. కాగా మండలం అక్కయ్యవలస గ్రామంలో మాజీ సైనికుడు తిమడాన లచ్చుమయ్య, గ్రామ పెద్దలు గంగులు, కుమార్, తూలుగు సూర్యనారాయణ, లక్ష్మణరావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు.

# పెద్ద ముషిడివాడలో అక్రమ లేఅవుట్

### అమ్మకానికి సిద్ధంగా ప్లాట్లు
### వీఎంఆర్‌డిఎ ఆదాయానికి భారీ గండి
### భూ వినియోగ మార్పిడి లేదు
### వి ఎం ఆర్ డి ఏ అనుమతులు లేవు




పరవాడ, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్:

వీఎంఆర్టీఏ పరిధిలో అక్రమ లేఅవుట్ల ద్వారా ఇళ్ల స్థలాలు అమ్మకాలు జరుగుతూ ఉంటే నిద్ర వస్తలో వీఎంఆర్డీఏ, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల మార్కెట్ విలువ ఉన్న వ్యవసాయ భూములు అక్రమంగా మార్పు చెందుతే సంబంధిత శాఖ అధికారులు తమకు సంబంధం లేనట్లే ఉంటూ అక్రమ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల పెదముషిడివాడ గ్రామంలో సర్వేనెంబర్ 205 లో 6 భూమిలో భారీగా అక్రమంగా లేఅవుట్ వేసి ప్లాట్లు అమ్మకాలు చేస్తున్న పంచాయతీ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడటం లేదు.ఏకరాల్లో ఎటువంటి భూ వినియోగ మార్పిడి లేకుండానే అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేయడంతో పంచాయతీరాజ్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ కూడా భారీగా నష్టపోతున్నాయి. దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు రియాల్టర్లు భరితేగించి అక్రమ లేఔట్ లు వేస్తూ ఉంటే వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు సిబ్బంది చేతులు ముడుచుకుని కూర్చొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఅవుట్‌లు, నిర్మాణాలను అడ్డుకునేందుకు పంచాయతీ కార్యదర్శులకు సయితం అధికారాలను కట్టబెట్టింది. అయితే పంచాయతీ సర్పంచ్ కింద కార్యదర్శులు పనిచేయాల్సి ఉండటంతో అక్రమాలకు అడ్డుచెప్పడం లేదు. పంచాయతీలకు రావల్సిన లక్షలాది రూపాయల భవన నిర్మాణ ఫీజుల ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. అక్రమ లేఅవుట్లు వేసిన రియాక్టర్లతో కుమ్మక్కవడంతో అటు పంచాయతీ, ఇటు రెవెన్యూ, మరొపక్క రిజిస్ట్రేషన్ ఆదాయాన్ని సయితం కోల్పోవాల్సి వస్తుంది. ఇదంతా అధికారుల కనసన్ననలోనే సాగుతున్నా కనీసం అక్రమ నిర్మాణానికి, భూ వినియోగ మార్పిడి నోటీసు సయితం జారీ చేయలేదంటే అధికారులు ఎంతగా రియాల్టర్లకు సహకరిస్తున్నారని విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. పెదముషిడివాడ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 205లో6 సబ్ డివిజన్లో భారీగా రోడ్డు నిర్మించి అక్రమంగా లేఅవుట్ ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్మకానికి సిద్ధం చేసిన వారు పంచాయతీ కార్యదర్శి ద్వారా లేదా నేరుగా విశాఖ మెట్రోపాలిటిన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథార్టీ(వీఎంఆర్‌డిఎ)నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. అయితే అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ ల్యాండ్(కనవర్షన్ ఫర్ నాన్ ఎగ్రికల్చరల్) యాక్ట్%-%2006 ప్రకారం భూ వినియోగ మార్పిడి చేయాల్సి ఉంటుంది. భూమి విలువలో 5శాతం చెల్లించాల్సి ఉంటుంది. అలా చెల్లించిన వారి నుంచి ఫెనాల్టీతో సహా వసూలు చేయాల్సి బాధ్యత వీఎంఆర్డీఏకు ఉంటుంది. ఇలా భూ వినియోగ మార్పిడి చేసిన భూములను సబ్‌రిజిస్ట్రార్‌లు గజాల లెక్కన క్రయవిక్రయాలు జరుపుతారు. వీటిని తప్పించుకునేందుకు పల్లెల్లో అక్రమంగా రియాల్టర్ల ఒత్తిడితో అక్రమ లేఔట్లలో ప్లాట్లకు ప్లాన్స్ మంజూరు చేస్తున్నారు. అయితే ఇప్పటివరకూ చిన్నచిన్న షెడ్లు, నివాస గృహాలు మాత్రమే అనధికారికంగా నిర్మాణాలు జరిగేవి. ఇందుకు భిన్నంగా ఇది కాస్త వీఎంఆర్‌డిఎ ఆదాయానికి సయితం భారీగా గండికొట్టింది. అనధికారిక లేఅవుట్ కావడంతో భూమి విలువలో 14శాతం ఓపెన్‌స్పేస్ కంట్రిబ్యూషన్ కింద వసూలు చేస్తారు. అలాగే లేబర్ కాంపొనెంట్ 1,2ల ద్వారా 12రకాల బిల్డింగ్ ఫీజులు వసూలు చేస్తారు. అంతకు మించి 30అడుగుల అప్రోచ్‌రోడ్డు (బిటి/సిసి)లేకుంటే రోడ్డు డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తారు. లక్షలాది రూపాయలు వికెపిసిపిఐఆర్ స్పెషల్ డెవలప్‌మెంట్ అథార్టీ ద్వారా వసూలు చేస్తారు. వీటన్నింటిని ఎగవేసి అక్రమ లేఔట్ లో ఏర్పాటు జరిగితే అధికారులు ఆ ఏమి చేస్తున్నారన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది. పరవాడ మండలంలో అక్రమ లేవట్లపై ఇప్పటికే ప్రజాసంఘాల ఆందోళన చేస్తుండగా మరోవైపు మరికొందరు లోకాయుక్త అధికారులపై ఫిర్యాదు చేసేందుకు సిద్దమవుతున్నారు. పెదముషి వాడలో ఏర్పాటుచేసిన అక్రమ లేవుట్ లో ప్లాట్లు అమ్మకాలు చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే నిలుపుదల చేయాలని వీటిని బ్లాక్ లిస్టులో పెట్టాలని పలువురు కోరుతున్నారు. అలాగే పెదముషిడివాడలో అక్రమ లేఔట్ పై వీఎంఆర్‌డిఎ(వికెపిసిపిఐఆర్ ఎస్‌డిఎ)కు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేసేందుకు కొందరు సిద్దమవుతున్నారు

## ఘనంగా అయ్యప్ప వార్షికోత్సవ వేడుకలు



కోటబొమాళి, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్: స్థానిక అయ్యప్పస్వామి ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గురుస్వాములు తంగుడు కృష్ణస్వామి, దూపాన వెంకటరమణస్వామి, ఆలయ పురోహితులు సుసరాపు క్రిష్ణస్వామి అద్వర్యంలో దీక్షాస్వాములు వేకువ జామునుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలనుండి వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం స్వామివారి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పడిపూజ కార్యక్రమం అనంతరం ద్వారపూడి అయ్యప్ప ఆలయంకి వెళ్లేందుకు పయనమయ్యారు.

## రైల్లో సురక్షిత ప్రసవం...!

### తల్లీ బిడ్డ క్షేమం- ఊపిరి పీల్చుకున్న రైల్వే



విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్‌న్యూస్ : ఓ మహిళ రైల్లో ప్రసవించింది. పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సంఘటన ఆదివారం రాత్రి విశాఖ సమీపంలో జరిగింది. దీనికి సంబంధించి వాల్తేరు రైల్వే అధికారులు, రైల్వే రక్షక పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి.ఆదివారం రాత్రి చెర్లపల్లి నుండి కిషన్‌గంజ్‌కు ఓ గర్భిణీ స్త్రీ ప్రయాణమైంది. అర్ధరాత్రి సుమారు 23:30 గంటలకు రైలు నెంబర్ 07046లో ఒక అద్భుతమైన ప్రాణాలను రక్షించే సంఘటన జరిగింది, కె. జైనాబ్ (31) అనే ప్రయాణీకురాలు రైలు ఎస్4 కోచ్‌లో ప్రయాణిస్తుండగా ఆమె తీవ్ర నొప్పులను అనుభవించింది. పంటి బిగువున నొప్పులను భరిస్తూనే రాత్రంతా టాయిలెట్‌లోకి వెళ్లి వస్తూండేది. ఈ విషయాన్ని గమనించిన తోటి ప్రయాణీకులు విశాఖలోని వాల్తేరు కమర్షియల్ అధికారులకు సమాచారం అందించారు. ఇక్కడి రైల్వే అధికారులు వెంటనే అప్రమత్తమై విశాఖ సమీపంలోని కొత్తవలస రైల్వే స్టేషన్‌లో తల్లీ బిడ్డను కిందికి దించి ఆ వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. టాయిలెట్‌లో ప్రసవించడంతో బిడ్డ పరిస్థితి కాస్త విషమంగా ఉందని గుర్తించిన రైల్వే అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లతో కొత్త వలస రైల్వే స్టేషన్‌లో సిద్దంగా ఉండడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించి తల్లీ బిడ్డను సంరక్షించారు. దీంతో ఆమె కుటుంబీకులు రైల్వే సిబ్బంది, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.

### అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో పలాస ఎమ్మెల్యే శిరీష.



పలాస,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మొగిలిపాడు లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే గౌతు శిరీష ఆవిష్కరించారు.అనంతరం పూలమాల లేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని,ఆయన ఆశ సాధనకై యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబురావు,పీరికట్ల విఠల్ రావు,బడ్డ నాగరాజు, గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,లొడగల కామేశ్వరరావు,అంబటి కృష్ణమూర్తి,మలిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని) సప్ప నవీన్,పట్ట మల్లేశు,సార నోములు,దడియాల నరసింహులు,కుమ్మరి ఆత్మరావ్,కుమ్మరి శివాజీ, బర్ల కృష్ణారావు,కృష్ణ కుమార్,ప్రకాష్ రావు,బుడత జగదీష్,సల్ల అప్పలస్వామి,సత్యం,సల్ల సింహాచలం,చిన్నారావ్, బాలు,స్వరాజ్,పాపారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



సంతబొమ్మాళి ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండలం లో సోమవారం ఘనంగా జరిగాయి. మండలం లో దండు గోపాలపురం,సంతబొమ్మాళి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారుఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు, జీరు భీమారావు, రేచుక్క ప్రసాదు రెడ్డి అప్పన్న, కూచెట్టి కాంతారావు, భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోత మధు సూ దనారావు, వైస్ ఎమ్.పి.పి ప్రతినిధి పొందల రామకృష్ణ , కోత ఇందిరా , అట్టడ తిరుపతి, చాట్ల అప్పలస్వామి,బసవల లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ..

### - తహసిల్దార్ జె. రామారావు



జలుమూరు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:జలమూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం స్థానిక ఎమ్మార్వో జె రామారావు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తహసిల్దార్ భారతజాతి నిర్మాణం, ప్రగతిలో బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు కొనియాడారు. మానవ మనుగడకు అభివృద్ధికి విద్య ప్రధాన ఆయుధమని తెలియజేసిన మహొన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నవ సమాజ నిర్మాణానికి దిక్సూచి అయిన భారత రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ కృషి అభినందనీయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్ కుమార్, వీఆర్వో రాము, బలగ అర్జున్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.